Place your advertisements on website

https://rajadhanivartalu.com
call us at whatsapp

94406 62699

# రాజధాని వార్తలు

# RAJADHANI VARTALU

ఏపి రాజధాని అమరావతి రైతులు ఇప్పటికీ ప్రభుత్వం నుండి తమ వార్షిక కౌలు చెల్లింపుల కోసం ఎదురు చూస్తున్నారు. ప్రభుత్వం వారి వార్షిక కౌలు వీలైనంత త్వరగా చెల్లిస్తుందని ఆశిస్తున్నాను. ప్రభుత్వం మరింత ఆలస్యం చేస్తే అవి సరైన పద్ధతి కానే కాదు- పి.హుస్సేన్ ఖాన్, ఎం.ఎస్.సి. ఎడిటర్, రాజధాని వార్తలు

rajadhanivartalu@gmail.com
94406 62699

అమరావతి సంపుటి (Vol) : 7 సంచిక (Issue) : 85 పేజీలు (Pages) : 8 వెల : రూ. 2.00 ఆంధ్రప్రదేశ్ 'రాజధాని' తొలి తెలుగు దినపత్రిక (Andhra Pradesh Capital's First Telugu Daily)

గురువారం, 2 - 10 - 2025

94406 62699 rajadhanivartalu rajadhaniv www.rajadhanivartalu.com RNI No.: APTEL/2019/77985 Postal regd: GTR/114/2025-27 స్థాపితం : 2015

## చొరబాటుదారులతో దేశానికి ముప్పు : ప్రధాని మోదీ



**న్యూఢిల్లీ :** భిన్నత్వంతో ఏకత్వానికి ప్రతీకగా ఉన్న భారతదేశానికి చొరబాటుదారుల నుంచి ముప్పు పొంచి ఉందని ప్రధాని మోదీ ఆందోళన వ్యక్తం చేశారు. వీరి వల్ల అంతర్గత భద్రతతోపాటు మత సామరస్యం ఆపదలో పడే అవకాశం ఉందన్నారు. బుధవారం న్యూఢిల్లీలో బీఆర్ అంబేద్కర్ ఇంటర్నేషనల్ సెంటర్‌లో భారతీయ జనతా పార్టీకి అనుబంధ సంస్థ రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ (ఆర్ఎస్ఎస్) శతాబ్ది ఉత్సవాల్లో ప్రధాని మోదీ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా రూ. 100 నాణెంతోపాటు పోస్టల్ స్టాంప్‌ను విడుదల చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. ఆర్ఎస్ఎస్ సేవలను ఈ సందర్భంగా ప్రశంసించారు. ఆర్ఎస్ఎస్ అనేది ఒక సంస్థ కాదని.. వ్యక్తిత్వ వికాసం ద్వారా దేశ నిర్మాణం కోసం పాటు పడే శక్తి అని అభివర్ణించారు. నేను అనే అహాన్ని వీడి.. మనం అనే సామూహి బావన వైపు నడిపించే ప్రయాణమే ఆర్ఎస్ఎస్ అని వివరించారు. ఆర్ఎస్ఎస్‌కు అనేక అనుబంధ సంస్థలు ఉన్నా కూడ.. వాటి అంతిమ లక్ష్యం ఒక్కటేనని..జాతీయతే అగ్రస్థానమని స్పష్టం చేశారు. అంతేకాకుండా ఈ అనుబంద సంస్థల మధ్య వైరుధ్యాలు ఉండని పేర్కొన్నారు. ఈ సంఘ్ వ్యవస్థాపకలు డాక్టర్ హెడ్గేవార్ దేశ నిర్మాణంతోపాటు స్వాతంత్ర్య పోరాటం కోసం ఆయన చేసిన సేవలను ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు. ఇక స్వాతంత్ర్యం అనంతరం ఆర్ఎస్ఎస్‌పై అనేక దాడులు జరిగాయని.. వాటన్నింటిని సైతం తట్టుకుని నిలబడిందని ప్రధాని మోదీ తెలిపారు. మరోవైపు ఈ ఏడాది స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు సందర్భంగా ప్రధాని మోదీ ప్రసంగిస్తూ కీలక వ్యాఖ్యలు చేశారు. భారతీయులను చొరబాటుదారుల నుంచి రక్షించేందుకే డెమొగ్రఫిక్ మిషన్ చేపట్టనున్నట్లు ఆయన ప్రకటించిన సంగతి తెలిసిందే. అదీకాక వచ్చే ఏడాది బెంగాల్ అసెంబ్లీ ఎన్నికలు జరగనున్నాయి. ఈ ఎన్నికల్లో వరుసగా మరోసారి పాలన పగ్గాలు చేపట్టాలని తృణమూల్ కాంగ్రెస్ పార్టీ అధినేత్రి, ముఖ్యమంత్రి మమతా బెనర్జీ అడుగులు వేస్తున్నారు. ఆ క్రమంలో ముస్లింలు అధికంగా ఉన్న బంగ్లాదేశ్ నుంచి ఓట్ల కోసం పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి, తృణమూల్ కాంగ్రెస్ చీఫ్ మమతా బెనర్జీ చొరబాటుదారులను ప్రోత్సహిస్తున్నారని విమర్శించిన విషయం విదితమే.

## పని చేయకపోతే ప్రజల ముందే నిలబెడతా.. సీఎం వార్నింగ్



**విజయనగరం, (రాజధాని వార్తలు):** జిల్లాలోని గజపతినగరం నియోజకవర్గం దత్తి గ్రామంలో పేదల సేవలో కార్యక్రమంలో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు పాల్గొని ప్రసంగించారు. ఉత్తరాంధ్రకు న్యాయం జరగాలన్న ఉద్దేశంతో భోగాపురంలో అంతర్జాతీయ విమానాశ్రయం చేపట్టామని తెలిపారు. ఎప్పుడో పూర్తి కావాల్సిన ప్రాజెక్టును కూడా గత పాలకులు ఆలస్యం చేశారని మండిపడ్డారు. కూటమి అధికారంలోకి వస్తూనే ఈ ప్రాజెక్టును పరుగులు పెట్టిస్తున్నామని తెలిపారు. 2026 ఆగష్టుకు భోగాపురం విమానాశ్రయాన్ని ప్రారంభిస్తామని వెల్లడించారు. ఈ ప్రాంతానికి పెద్ద ఎత్తున పరిశ్రమలు వస్తాయని...ప్రతీ నియోజక వర్గంలో పారిశ్రామిక పార్కులు ఏర్పాటు చేస్తున్నామని సీఎం తెలిపారు. సంక్షేమం ఇవ్వడమే కాదు రాష్ట్రాన్ని అభివృద్ధి చేస్తున్నామని చెప్పారు. పేదలకు అండగా కూటమి ప్రభుత్వం ఉంటుందని...చివరి రక్తపు బొట్టు వరకూ ప్రజల కోసమే పని చేస్తానని స్పష్టం చేశారు. ప్రజలకు కష్టాలు లేని, ఇబ్బందులు లేని సుపరిపాలన అందించేందుకు కృషి చేస్తున్నామని తెలిపారు. లంచాలు లేకుండా ప్రజలకు సుపరిపాలన అందించే బాధ్యత తీసుకున్నామన్నారు. వాట్సప్ ద్వారా పౌరసేవలు అందిస్తున్నామని...రహదారులను కూడా బాగు చేస్తున్నామని చెప్పారు. ఇచ్చే సంక్షేమం, చేసే అభివృద్ధి వల్ల ఆర్ధికంగా వృద్ధిలోకి వచ్చిన వారు సమాజంలో అట్టడుగున ఉన్నవారిని ఆదుకోవాలని పిలుపునిచ్చారు. పీ4 ద్వారా 1 లక్ష మంది మార్గదర్శకులు 10 లక్షల మంది పేదల్ని వృద్ధిలోకి తెస్తారన్నారు. ఆర్ధిక అసమానతలు తగ్గించి మెరుగైన జీవన ప్రమాణాలు అందించడానికే పీ4 కార్యక్రమమని వెల్లడించారు. రాష్ట్రంలో శాంతిభద్రతల సమస్య సృష్టించే ప్రయత్నం చేస్తే ఖబర్దార్ అని హెచ్చరించారు. ఆడ బిడ్డలకు స్వేచ్ఛ, రక్షణ కల్పించటంలో కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలిపారు సీఎం. ప్రజలు ఆశీర్వదిస్తేనే టీడీపీ, జనసేన, బీజేపీలు కూటమిగా ప్రభుత్వం ఏర్పాటు చేశాయన్నారు. డబుల్ ఇంజన్ సర్కార్‌తో రాష్ట్రం బాగుపడుతుందని అన్నారు. ప్రజలకు సేవలు అందించాల్సిన బాధ్యత ప్రభుత్వ ఉద్యోగులదని తెలిపారు. బాగా పనిచేయకపోతే గతంలో తిట్టేవాడినని ఇప్పుడు ప్రజల ముందు నిలబెడతా వార్నింగ్ ఇచ్చారు. ప్రజల బాగోగుల కోసం నిర్దిష్టమైన విధానాలు, అభివృద్ధి కార్యక్రమాలు అమలు చేస్తున్నామని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పేర్కొన్నారు.

## రాజమండ్రి - తిరుపతి విమాన సర్వీసును ప్రారంభించిన కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు

**రాజమండ్రి, (రాజధాని వార్తలు):** రాజమండ్రి నుండి తిరుపతికి నూతన విమాన సర్వీసును కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు బుధవారం నాడు ప్రారంభించారు. న్యూఢిల్లీలోని కేంద్ర పౌర విమానయాన శాఖ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో రాజమండ్రి పార్లమెంట్ సభ్యురాలు దగుబాటి పురందేశ్వరి పాల్గొన్నారు. ఇదే సందర్భంలో ఆంధ్రప్రదేశ్ పర్యాటక శాఖ మంత్రి కందుల దుర్గేశ్ తో పాటు స్థానిక ఎమ్మెల్యేలు రాజమండ్రి నుండి వర్చువల్ విధానంలో ఈ ప్రారంభోత్సవ వేడుకలో పాల్గొన్నారు. జెండా ఊపి నూతన సర్వీసును ప్రారంభించారు. ఈ నూతన విమాన సర్వీసు వల్ల.. కలియుగ దైవం శ్రీ వేంకటేశ్వరుని ఆశీస్సులతో, ఆంధ్రప్రదేశ్ ఆధ్యాత్మిక రాజధాని తిరుపతి ఇప్పుడు సాంస్కృతిక రాజధాని రాజమండ్రితో నేరుగా కలిసిందని రామ్మోహన్ నాయుడు తెలిపారు. విజయదశమి పండుగ పర్వదినాన ప్రారంభమైన ఈ విమాన సర్వీసుకు విశేష స్పందన లభించిందని తెలిపిన రామ్మోహన్ నాయుడు.. సర్వీసుకు సంబంధించి అన్ని విమానాల్లో 100 శాతం బుకింగ్స్ జరగడం ఆనందంగా ఉందని అన్నారు. ఈ అవకాశాన్ని కల్పించిన అలయెన్స్ ఎయిర్‌కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఇందుకు సంబంధించి షెడ్యూల్ ను విడుదల చేశారు. ఏటీఆర్ 72 విమానం ఉదయం 09:25 గంటలకు తిరుపతి నుండి రాజమండ్రి చేరుకుని, తిరుగు ప్రయాణాన్ని ఉదయం 10:15 గంటలకు ప్రారంభిస్తుంది. అక్టోబర్ 2 నుండి ప్రతీ వారం మంగళవారం, గురువారం, శనివారం రోజుల్లో



సేవలు ఉంటాయి. కొత్త సమయాల ప్రకారం ఉదయం 09:25కు తిరుపతి నుండి రాజమండ్రికి విమానం బయలు దేరి, ఉదయం 09:50కు తిరుగు ప్రయాణం సాగుతుంది. ఈ కొత్త ఎయిర్ కనెక్టివిటీ ప్రాంతీయ అనుసంధానాన్ని పెంపొందించడంతో పాటు శ్రీ వెంకటేశ్వర స్వామి దర్శనార్థం తిరుమలకు వెళ్లే అనేక మంది భక్తులకు ఉపయోగపడనుందని స్పష్టం చేశారు. గత సంవత్సరం ఆరు నెలల వ్యవధిలో ఎన్డీఏ ప్రభుత్వ కృషితో విమానయాన రంగాన్ని విస్తరిస్తూ వేగంగా ఎదుగుతున్నామని రామ్మోహన్ నాయుడు స్పష్టం చేశారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో విమాన సంబంధాలను మరింత బలోపేతం చేయడంలో కట్టుబడి ఉన్నామని తెలిపారు. ఈ దిశలో ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ దూరదృష్టి, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్‌ల నాయకత్వం తనకు ఎప్పుడూ ప్రేరణ ఇస్తుందని రామ్మోహన్ నాయుడు స్పష్టం చేశారు.

## పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న కలెక్టర్

**నెల్లూరు, (రాజధాని వార్తలు):** ప్రతినెలా ఒకటో తేదీన పేదల సేవలో ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా ఎన్‌టిఆర్ భరోసా సామాజిక పింఛన్లను జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లా బుధవారం పంపిణీ చేశారు. నెల్లూరు నగరంలోని మూలాపేట ఈఎస్ఆర్ఎం స్కూల్ సమీపంలో పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో కలెక్టర్ పాల్గొన్నారు. గతంలో ఎలక్ట్రిషన్ గా పనిచేసి మూడు సంవత్సరాలుగా మంచానికే పరిమితమైన పక్షవాతం రోగి సిరివెళ్ల శ్రీనివాస్ (62)కు రూ. 15 వేలు, ఒంటరి మహిళ శారద(55)కు రూ. 4వేలు పింఛన్లను పంపిణీ చేసి వారి ఆరోగ్య పరిస్థితి, యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. శ్రీనివాస్ యొక్క మెడికల్ రిపోర్ట్‌లను స్వయంగా పరిశీలించారు. అవసరమైతే ఎమ్మారై స్కాన్ తీయించాలని, ప్రభుత్వ సర్వజన ఆస్పత్రిలోని న్యూరాలజీ డాక్టర్ ఫణికి చూపించాలని సూచించారు. జిల్లా కలెక్టర్ స్వయంగా ఇంటికి వచ్చి పింఛన్లు అందించడం పట్ల



కుటుంబ సభ్యులు సంతోషాన్ని వ్యక్తం చేస్తూ, ప్రభుత్వానికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. కలెక్టర్ వెంట నగర పాలక సంస్థ కమిషనర్ నందన్, సచివాలయం అధికారులు మోసిన (వెల్ఫేర్ అసిస్టెంట్), రజిని (ఎడ్యుకేషన్), తదితరులు వున్నారు.

## వి ఎస్ ఇ జెడ్ ద్వారా ఇండియా యు.కె సమగ్ర ఆర్థిక, వాణిజ్య ఒప్పందం ఔట్రీచ్ కార్యక్రమం




**విశాఖపట్నం, (రాజధాని వార్తలు):** విశాఖపట్నం ప్రత్యేక ఆర్థిక మండలం (వి ఎస్ ఇ జెడ్) భారతదేశం- యుకె సమగ్ర ఆర్థిక మరియు వాణిజ్య ఒప్పందం (సిఇటిఎ) పై ఔట్రీచ్ కార్యక్రమాన్ని సెప్టెంబర్ 30, 2025న విశాఖపట్నంలోని హోటల్ నోవాటెల్‌లో నిర్వహించింది. రోష్ని కొరటి, ఐఎఎస్, జాయింట్ డెవలప్‌మెంట్ కమిషనర్, వి ఎస్ ఇ జెడ్ తన ప్రారంభ ప్రసంగంలో, భారతదేశం-యుకె సమగ్ర ఆర్థిక మరియు వాణిజ్య ఒప్పందం సదుపాయంపై ఎగుమతిదారులలో అవగాహన కల్పించడానికి గౌరవనీయ వాణిజ్య మరియు పరిశ్రమల మంత్రి పియూష్ గోయల్ ఆదేశాల మేరకు ఈ ఔట్రీచ్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. విశాఖపట్నం స్పెషల్ ఎకనామిక్ జోన్, జోనల్ డెవలప్‌మెంట్ కమిషనర్, ఐఆర్ ఎస్ ఎం ఇ, శ్రీనివాస్ ముప్పాల తన ప్రసంగంలో భారతదేశం-యుకె సమగ్ర ఆర్థిక మరియు వాణిజ్య ఒప్పందం సదుపాయం యొక్క ముఖ్య నిబంధనలైన వస్తువులపై సుంకం లేని యాక్సెస్, మూల నియమాలు, ప్రజా సేకరణ, సేవలకు మార్కెట్ యాక్సెస్, డబుల్ కాంట్రిబ్యూషన్ కన్వెన్షన్‌ను విశదీకరించారు. విశాఖపట్నంలోని కస్టమ్స్ ప్రిన్సిపల్ కమిషనర్ ఎన్.శ్రీధర్ తన ప్రసంగంలో, ఆంధ్రప్రదేశ్‌లోని ఎగుమతిదారులు భారతదేశం-యుకె సమగ్ర ఆర్థిక మరియు వాణిజ్య ఒప్పందం సదుపాయంపై అమలు ద్వారా ఎలా ప్రయోజనం పొందుతారో వివరించారు. కెన్సింగ్టన్ మరియు చెల్సియా రాయల్ బరో డిప్యూటీ మేయర్ ఆరియన్ ఉదయ్ అరేటి తన ప్రసంగంలో, భారతీయ ఎగుమతిదారులు ముఖ్యంగా వ్యవసాయం మరియు ఆహార ప్రాసెసింగ్ రంగాలలో నాణ్యతా ప్రమాణాలను మెరుగుపరచడంపై కృషి చేయాల్సిన అవసరం ఉందని నొక్కి చెప్పారు. ఎందుకంటే వారు కఠినమైన నాణ్యత తనిఖీలకు లోనవుతారు మరియు భారతదేశం మరియు యుకె ఇండియా-యుకె సిఇటిఎ నుండి గణనీయంగా ప్రయోజనం పొందుతాయని నొక్కి చెప్పారు. భారతదేశం-యుకె సమగ్ర ఆర్థిక మరియు వాణిజ్య ఒప్పందం సదుపాయంపై “భారతీయ ఎగుమతిదారులకు అవకాశాలు” అనే అంశంపై వి ఎస్ ఇ జెడ్ డిప్యూటీ డెవలప్‌మెంట్ కమిషనర్ ఎ.వి. శివ ప్రసాద రెడ్డి, భారతదేశం-యుకె ట్రేడ్ డైనమిక్స్, ఇండియా-యుకె సిఇటిఎ యొక్క ముఖ్య లక్షణాలు మరియు భారతీయ ఎగుమతిదారులకు రంగాల వారీగా అవకాశాలను నొక్కి చెబుతూ ఒక ప్రజెంటేషన్ ఇచ్చారు. శ్రావణ్ షిప్పింగ్ మేనేజింగ్ డైరెక్టర్ జి.సాంబశివ రావు మరియు ఇ పి సి ఇ ఎస్ చైర్మన్ శ్రీకాంత్ బాడిగ పరిశ్రమ నుండి తమ విలువైన దృక్పథాలను సభలో విశదీకరించారు.

## విజయవాడ పత్రికా సమాచార కార్యాలయ డైరెక్టర్‌గా జి.సురేష్ కుమార్ ఐఐఎస్



**విజయవాడ, (రాజధాని వార్తలు):** విజయవాడలోని పత్రికా సమాచార కార్యాలయ డైరెక్టర్‌గా జి సురేష్ కుమార్ ఐఐఎస్ బాధ్యతలు స్వీకరించారు. ప్రెస్ రిజిస్ట్రార్ జనరల్ ఆఫ్ ఇండియాకు (పిఆర్‌జిఐ) డిప్యూటీ ప్రెస్ రిజిస్ట్రార్ జనరల్‌గా కూడా ఆయన అదనపు బాధ్యతలు నిర్వహిస్తారు. ఇండియన్ ఇన్ఫర్మేషన్ సర్వీస్ (ఐఐఎస్) సీనియర్ అధికారి అయిన సురేష్ కుమార్ పిఐబిలో బాధ్యతలు స్వీకరించడానికి ముందు ఐదు సవంత్సరాల పాటు రాష్ట్ర ప్రభుత్వంలో వివిధ హోదాలలో విధులు నిర్వర్తించారు. గతంలో విజయవాడలోని దూరదర్శన్ న్యూస్ ప్రాంతీయ వార్తల విభాగ అధిపతిగా, హైదరాబాద్ డిపిఆర్ డిఫెన్స్ ప్రజా సంబంధాల అధికారిగా, ఢిల్లీ ఇ ఎమ్ ఎమ్ సిలో సహాయ సంచాలకులుగా పనిచేశారు. రాష్ట్రంలోని కేంద్ర ప్రభుత్వ సంస్థల ప్రచార కార్యకలాపాలు మరియు డిప్యూటీ ప్రెస్ రిజిస్ట్రార్ జనరల్‌గా ప్రింట్ మీడియా సంస్థలకు సంబంధించిన వివిధ కార్యకలాపాలను తన కొత్త హోదాలో సమన్వయం చేస్తానని సురేష్ కుమార్ తెలియజేశారు.

## విజయదశమి రోజు కనకదుర్గమ్మ తెప్పోత్సవం రద్దు

**అమరావతి, (రాజధాని వార్తలు):** విజయదశమి రోజు కనకదుర్గమ్మ తెప్పోత్సవం అధికారులు రద్దు చేశారు. కృష్ణా నదికి 6 లక్షల 75 వేల క్యూసెక్కుల వరద వస్తుండటంతో అమ్మవారి నదీ విహారం రద్దు చేసినట్లు తెలిపారు.

ఈ మేరకు హంస వాహనంలో దుర్గా మల్లేశ్వర స్వామివార్ల ఉత్సవ విగ్రహాలను ఉంచి దుర్గ గుడి అర్చక స్వాములు పూజలు నిర్వహించనున్నారు. తెప్పోత్సవం నిర్వహిస్తే ప్రమాదం ఉంటుందని, ఘంట్ మీద అమ్మవారికి పూజలు మాత్రమే నిర్వహించాలని అధికారులు నిర్ణయించారు. దీంతో భక్తులు నిరుత్సాహానికి గురయ్యారు. రాష్ట్ర వ్యాప్తంగా దేవీ నవరాత్రి ఉత్సవాలు వైభవంగా జరుగుతున్నాయి. అన్ని నగరాలు, పట్టణాలు, పల్లెల్లో దసరా పండుగ శోభ సంతరించు కుంది. దీంతో ఆలయాలు భక్తులతో కిటకిటలాడుతున్నాయి. భక్తజనం అమ్మవారిని దర్శించి తరించిపోతున్నారు. ఒక్కో ప్రాంతంలో ఒక్కోలా పూజలు చేసి భక్తులు తమ మొక్కులు తీర్చుకుంటున్నారు.

# బిషప్స్ కౌన్సిల్ ఎపి అధ్యక్షునిగా డాక్టర్ సువార్త రాజు



**సామర్లకోట, (రాజధాని వార్తలు):** తెలుగు బిషప్స్ కౌన్సిల్ ఆంధ్రప్రదేశ్ మొట్టమొదటి అధ్యక్షునిగా అంతర్జాతీయ వర్తమానికులు, సామర్ల కోట ట్రూ గాస్పల్ బాప్టిస్టు సంఘ కాపరి డాక్టర్ ఈలి సత్య సువార్తరాజు నియమితులయ్యారు. ఈ మేరకు మంగళవారం సామర్లకోట బ్రౌన్ పేట ట్రూ గాస్పల్ బాప్టిస్టు సంఘము నందు తెలంగాణ, ఆంధ్ర, భారత దేశానికి సంబంధించిన తెలుగు బిషప్స్ కౌన్సిల్ ప్రారంభోత్సవ కార్యక్రమాన్ని నిర్వహిం చారు. ఈ కార్యక్రమానికి నేషనల్ ఇండిపెండెంట్ బిషప్స్ కౌన్సిల్ ఫౌండర్, చైర్మన్ ఆర్చ్ బిషప్ డాక్టర్ మార్టిన్ కాట్రగడ్డ, టిబిసి ఫౌండర్ చైర్మన్ బిషప్ సాల్మన్, తెలంగాణ బిజెపి మైనార్టీ మోర్చ నాయకురాలు ఆల్క మనోజ్ ముఖ్య అతిథులు హాజరయ్యారు. ఈ సందర్భంగా ముఖ్య అథితులు మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి సంబంధించి తెలుగు బిషప్స్ కౌన్సిల్ ప్రారంభోత్సవ కార్యక్రమం సామర్లకోటలో నిర్వహించడం జరుగుతుందన్నారు. దానితో పాటు ప్రార్థన గోపురాలను ప్రారంభించడం జరుగుతుందన్నారు. ఇప్పటివరకు రాష్ట్ర వ్యాప్తంగా ఏడు ప్రార్ధన గోపురాలను ప్రారంభించడం జరిగిందని, ఎనిమిదవ ప్రార్ధన గోపురాన్ని తెలుగు బిషప్స్ కౌన్సిల్ ఆంధ్రప్రదేశ్ ద్వారా సామర్లకోటలో జీవనది ప్రార్ధన మందిరాన్ని ప్రారంభించడం జరిగినట్లు పేర్కొన్నారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ తెలుగు బిషప్స్ కౌన్సిల్ మొట్టమొదటి అధ్యక్షునిగా ఎంపిక చేస్తూ డాక్టర్ ఈలీ సత్య సువార్త రాజుకు నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా సువార్తరాజును తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి చెందిన పలువురు బిషప్‌లు, సంఘ సభ్యులు దుస్సాలువాలు, పూలమాలలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో బిషప్ డాక్టర్ విద్యాసాగర్, బిషప్ డాక్టర్ ఎస్.యేసు రాజు, ఆర్చ్ బిషప్ డాక్టర్ భాస్కర్ రెడ్డి, బిషప్ డాక్టర్ శామ్యూల్, బిషప్ సుందర్ జేమ్స్, బిషప్ జాకప్ ప్రసాద్, బిషప్ కె.టి బెంజిమెన్, బిషప్ డాక్టర్ యోహాన్ తాడి, తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి చెందిన పలువురు బిషప్‌లు, ఆర్చ్ బిషప్‌లు, ట్రూ గాస్పల్ సంఘ సభ్యులు పాల్గొన్నారు.

# కోటి రూపాయలపై విలువ గల గంజాయి పట్టివేత

**- ఎస్ఐ మేడ ప్రసాద్‌ని అభినందించిన పోలీస్ బాస్‌లు - గంజాయి రవాణా చేస్తున్న నిందితుడి అరెస్ట్ - శభాష్ భద్రాద్రి జిల్లా పోలీస్ అని రాష్ట్రస్థాయి సోషల్ మీడియాలలో ప్రశంసలు**



**బూర్గంపాడు, (రాజధాని వార్తలు):** బూర్గంపహాడ్ మండల పరిధిలోని మొరంపల్లి బంజర సమీపంలో బూర్గంపహాడ్ ఎస్ఐ మేడ ప్రసాద్ తమ సిబ్బందితో కలిసి గంజాయి అక్రమ రవాణాపై విశ్వనియత సమాచారం మేరకు సోమవారం చాటుగా మాటు వేసి మెరుపు దాడులు నిర్వహించారు. చింతూరు నుండి హర్యానాకు చెందిన హెచ్ ఆర్ 33 బి 6330 కారుతో పాటు ఒక వ్యక్తిని అదుపులోకి తీసుకొని, మంగళవారం పాల్వంచ సిఐ సతీష్ సమక్షంలో మీడియా సమావేశంలో ఓ ప్రకటన విడుదల చేసారు. ఇట్టి గంజాయి సుమారు 204.930 కిలోలుగా దీని విలువ సుమారు కోటి రూపాయల పైగా అక్షరాల రూ. 1,02,46,500/- లుగా వెల్లడించారు. నిందితుడు హర్యానా రాష్ట్రానికి చెందిన సంజీవ్ కుమార్ తన కార్ ఓనర్ అయిన ప్రిన్స్ కుమార్ ఆదేశాల ప్రకారం చింతూరు వైపు వెళ్లి అక్కడ ప్రధాన్ ఖారా, లఖన్ హంతాల్ వద్ద గంజాయి లోడ్ చేసుకొని తిరిగి హర్యానా వెళుతుండగా పట్టు పడడం జరిగిందని తెలిపారు. ఎస్సై ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి నిందితుడిని రిమాండ్కు తరలించారు. ఎస్ఐ మేడ ప్రసాద్‌ని ఎస్సై నాగబిక్షంని వారి సిబ్బందిని అభినందించిన పోలీస్ బాస్‌లు. శభాష్ భద్రాద్రి జిల్లా పోలీస్ అని రాష్ట్ర స్థాయి సోషల్ మీడియాలలో ప్రశంసలు కురిపిస్తున్నారు. నిందితుల వివరాలు: 1. సంజీవ్ కుమార్ తండ్రి జయ భగవాన్, కార్ డ్రైవర్, కురుక్షేత్ర హర్యానా. పరారీలో ఉన్న నిందితుల వివరాలు 2. ప్రిన్స్ కుమార్ R/o హర్యానా 3. ప్రధాన్ కారా 4. లఖన్ హంతాల్.

# జీఎస్టీ తగ్గింపుతో వ్యవసాయ రంగానికి ఊపిరి : కేంద్ర మంత్రి భూపతిరాజు



**భీమవరం, (రాజధాని వార్తలు):** వ్యవసాయ పరికరాలపై జీఎస్టీ తగ్గించడం రైతులకు పెద్ద ఊరట కేంద్ర ఉక్కు, భారీ పరిశ్రమల సహాయ మంత్రి భూపతి రాజు శ్రీనివాస వర్మ అన్నారు. ఉత్పత్తి వ్యయాలు తగ్గుతాయని వివరించారు. భీమవరం లూథరన్ స్కూల్ మైదానంలో మంగళవారం "సూపర్ జీఎస్టీ – సూపర్ సేవింగ్స్" కార్యక్రమం జరిగింది. పెద్ద ఎత్తున ట్రాక్టర్ ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీని ఉప సభాపతి కనుమూరి రఘురామకృష్ణంరాజు ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ చదలవాడ నాగరాణి స్వయంగా ట్రాక్టర్ నడిపి రైతులను ఉత్సాహపరిచారు. పరిణితితో కూడిన కలెక్టర్ డ్రైవింగ్ చూసి ప్రజలు ఆశ్చర్యపోయారు. మంత్రి శ్రీనివాస వర్మ కూడా నాగరాణితో కలిసి ట్రాక్టర్‌లో ప్రయాణించారు. ఉప సభాపతి రఘురామకృష్ణంరాజు కూడా ట్రాక్టర్ నడిపి రైతులకు ప్రోత్సాహం ఇచ్చారు. సెప్టెంబర్ 22 నుండి కొత్త జీఎస్టీ రేట్లు అమల్లోకి వచ్చాయని మంత్రి వివరించారు. 12 లేదా 7 శాతం ఉన్న పన్ను ఇప్పుడు 5 శాతానికి పరిమితం కావడం వల్ల అందరికీ మేలు జరుగుతుందని చెప్పారు. ఆరోగ్య, విద్య, బీమా రంగాల్లో కూడా జీఎస్టీ తగ్గిందని తెలిపారు. కొన్ని వస్తువులు జీరో శాతానికి తగ్గించబడ్డాయని చెప్పారు. రాజ్యసభ సభ్యుడు పాకాల వెంకట సత్యనారాయణ మాట్లాడుతూ కరోనా సమయంలో కూడా వ్యవసాయ రంగం 2 శాతం వృద్ధి సాధించిందని గుర్తు చేశారు. ఇప్పుడు జీఎస్టీ తగ్గింపుతో ప్రతి కుటుంబం నెలకు రూ 3,000 – 5,000 వరకు ఆదా చేసుకోవచ్చని అన్నారు. కలెక్టర్ నాగరాణి జీఎస్టీ తగ్గింపు వల్ల సాధారణ ప్రజలకు నిజమైన ఉపశమనం లభిస్తోందని చెప్పారు. ఆహారం, మందులు, పాఠ్యపుస్తకాలు, బట్టలు, రవాణా వంటి వాటికి పన్నులు తగ్గించారని వివరించారు. మత్స్యకారులు, చిన్న తరహా వ్యాపారులు, నేత కార్మికులు, శిల్పులు, జిమ్‌లు, టూరిజం, లాజిస్టిక్స్ రంగాల వారికి ఉపయోగం కలుగుతుందని తెలిపారు. జీఎస్టీ స్లాబులు నాలుగు నుంచి రెండు మాత్రమే మిగిలాయని చెప్పారు. రాష్ట్రానికి ఏడాదికి రూ. 8,000 కోట్ల నష్టం వచ్చినా ప్రజా ప్రయోజనాల కోసం ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుందని తెలిపారు. ముఖ్యంగా హస్తకళలు, నూలు రంగానికి జీరో శాతం జీఎస్టీ అమలు పెద్ద ఊరట అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే పులపర్తి రామాంజనేయులు, ఏపీఐఐసీ చైర్మన్ మంతెన రామరాజు, మాజీ ఎంపీ తోట సీతారామలక్ష్మి, అధికారులు, రైతులు, ప్రజా ప్రతినిధులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# అవినీతి అధికారులపై చర్యలు తీసుకోండి

**- జోనల్ కమీషనర్‌కి టిడిపి రాష్ట్ర కార్యదర్శి గంటా నూకరాజు విజ్ఞప్తి**



**భీమిలి, (రాజధాని వార్తలు):** జోనల్ కార్యాలయం రెవెన్యూ అధికారులపై ప్రజలనుండి ఎక్కువ పిర్యాదులు వస్తున్నాయని వారిపై సమగ్ర విచారణ జరిపి తగిన చర్యలు తీసుకోవాలని జోనల్ కమీషనర్ ఒమ్మి అయ్యప్పనాయుడుని టిడిపి రాష్ట్ర కార్యదర్శి, అనకాపల్లి నియోజకవర్గం సంస్థాగత ఎన్నికల పరిశీలకులు గంటా నూకరాజు వినతిపత్రం ద్వారా కోరారు. సోమవారం ప్రజా సమస్యల పరిష్కార వేదికలో భాగంగా భీమిలి జోన్‌లో ఉన్న పలు సమస్యలపై గంటా నూకరాజు జోనల్ కమీషనర్ కు పిర్యాదు చేసారు. కొత్తగా ఇంటిపన్నులు వేయుటకోసం పేదల నుండి వేల రూపాయలు డిమాండ్ చేస్తున్నట్లు ప్రజలనుండి పిర్యాదులు వస్తున్నాయని ముఖ్యంగా సూపరెంటెండెంట్ సారిపల్లి శ్రీనివాస్, రెవిన్యూ ఇన్స్పెక్టర్ ముగడ రాజులపై పిర్యాదులు వస్తున్నాయని ఇలాంటి పరిణామం మంచిది కాదని సదరు అధికారులపై దర్యాప్తు చేసి చర్యలు తీసుకోవాలని లేని పక్షంలో సుందరమైన, మచ్చలేని భీమిలికి ఈ అధికారులు కారణంగా చెడ్డపేరు వచ్చే ప్రమాదం ఉందని అన్నారు. ఇప్పటివరకు భీమిలికి మంచి పేరుందని రాజకీయ నాయకులనుండి గాని, అధికారుల నుండి గాని, ప్రజా ప్రతినిధుల నుండి గాని ఎటువంటి మచ్చ లేదని ప్రశాంతమైన భీమిలిలో ఎంతోమంది సంఘసేవకులు, సామాజిక సేవకులు ఉన్నారని ఎంతో మంచి చరిత్ర ఉండే ఈ ఊరికి అవినీతి అనే మచ్చ రాకూడదని తక్షణమే సదరు అధికారులపై చర్యలు తీసుకోవాలని కోరారు అదేవిదంగా భీమిలి జోన్ 3వ డివిజన్ గొల్లలపాలెం కొండవాలు ప్రాంతంలో నూతనంగా నిర్మిస్తున్న కళ్యాణమండపం మధ్యలో ఆగిపోయిందని సంబంధిత అధికారుల దృష్టిలో పెట్టి కావలసిన నిధులను మంజూరు చేయించి త్వరితగతిన నిర్మాణం చేయుటకు రూపకల్పన చేయవలసినదిగా కోరారు. రెల్లివీధిలో శిధిలావస్థలో ఉన్న ప్రజా మరుగుదొడ్లు స్థానంలో కొత్తది నిర్మాణం చేసి ప్రజలకు అందుబాటులోకి తేవాలని అదేవిదంగా రెల్లివీధి స్మశానవాటికలో మౌలిక వసతులు కల్పించాలని గంటా నూకరాజు విజ్ఞప్తి చేసారు.

# మాదక ద్రవ్యాలు, వాటి దుర్వినియోగం - అవగాహన కార్యక్రమం





**విజయనగరం, (రాజధాని వార్తలు):** స్థానిక సీతం కళాశాలలో జరుగుతున్న పది రోజుల సంయుక్త వార్షిక శిక్షణ శిబిరంలో భాగంగా "మాదకద్రవ్యాలు మరియు వాటి దుర్వినియోగం" అనే అంశంపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విశాఖపట్నం నార్కోటిక్స్ కంట్రోల్ బ్యూరో ఇన్‌స్పెక్టర్ సతీష్ కుమార్, సబ్-ఇన్‌స్పెక్టర్ అభిజీత్ నాయర్ హాజరై మాట్లాడారు. ఇన్‌స్పెక్టర్ సతీష్ కుమార్ మాట్లాడుతూ ప్రస్తుత డ్రగ్స్ దృశ్యాన్ని వివరిస్తూ, యువత ఎందుకు మాదక ద్రవ్యాల బారిన పడుతున్నారో, దాని వెనుక ఉన్న కారణాలను విశదీకరించారు. డ్రగ్స్‌కు బానిసైన వారిలో కనిపించే లక్షణాలు, వాటి వాడకం వల్ల శారీరక-మానసిక ఆరోగ్యంపై పడే దుష్ప్రభావాలను వివరించారు. అలాగే, డ్రగ్స్ దుర్వినియోగం వల్ల వ్యక్తిగత జీవితం మాత్రమే కాకుండా కుటుంబాలు, సమాజం మొత్తానికీ ఆర్థిక, సామాజిక నష్టాలు కలుగుతాయని తెలియజేశారు. డిప్యూటీ క్యాంప్ కమాండెంట్ లెఫ్టినెంట్ కల్నల్ గుంటముక్కల భద్రయ్య మాట్లాడుతూ మాదకద్రవ్యాల దుర్వినియోగాన్ని నివారించడానికి ప్రతి ఒక్కరూ కట్టుబడి ఉండాలని, యువతపై తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, స్నేహితులు నిరంతరం దృష్టి పెట్టాలని సూచించారు.

ఈ కార్యక్రమంలో కళాశాల డైరెక్టర్ డాక్టర్ మజ్జి శశిభూషణ్, సుబేదార్ ఆలేటి చంద్ర రావు, ఎన్సిసి అధికారులు కెప్టెన్ సత్యవేణి, లెఫ్టినెంట్ ప్రశాంత్, లెఫ్టినెంట్ కృష్ణ కిషోర్ కృష్ణ, సిఎస్ఓ సత్యనారాయణతో పాటు యూనిట్ అధికారులు మరియు ఎన్సిసి కాడేట్లు చురుకుగా పాల్గొన్నారు.

# గూగుల్ భూములకు పరిహారం పెంపు : భీమిలి ఎమ్మెల్యే గంటా



**ఆనందపురం, (రాజధాని వార్తలు):** ఆనందపురం మండలం తర్లువాడలో గూగుల్ డేటా సెంటర్ కోసం సేకరిస్తున్న భూముల పరిహారాన్ని పెంచుతూ ప్రభుత్వం నిర్ణయం తీసుకుందని భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు తెలిపారు. సోమవారం ఎం.వి.పి. కాలనీలోని క్యాంప్ కార్యాలయంలో ఆర్డీఓ సంగీత్ మాధుర్‌తో కలిసి రైతులతో ఆయన సమావేశమయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ భూసేకరణ సమయంలో ఉన్న మార్కెట్ ధరను పెంచడం అనేది ఇప్పటివరకూ ఎక్కడా లేదని.. రైతుల విజ్ఞప్తిని సీఎం చంద్రబాబు నాయుడు దృష్టికి తీసుకు వెళ్లడంతో ఎకరానికి రూ. 2.55 లక్షలు పెంచారని వెల్లడించారు. ప్రస్తుతం తర్లువాడలో ఎకరం ప్రభుత్వ మార్కెట్ ధర రూ. 17 లక్షలుగా ఉందని, దీనికి రెండున్నర రెట్ల మొత్తాన్ని పరిహారంగా ప్రభుత్వం నిర్ణయించిందన్నారు. తాజాగా పెంచిన ధర వల్ల డి. పట్టా రైతులకు ఎకరానికి రూ. 6.37 లక్షలు పెరుగుతుందని చెప్పారు. భూములు ఇచ్చిన రైతులకు ఔట్ సోర్సింగ్ ఉద్యోగాలు ఇస్తామని, ఉపాధి కోసం షాపింగ్ కాంప్లెక్స్ నిర్మించి అందులో షాపులు కేటాయిస్తామన్నారు. అలాగే ఇళ్ల నిర్మాణాల కోసం 3 సెంట్లు చొప్పున ఇంటి స్థలాలు ఇస్తామని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఎమ్మార్వో శ్రీనుబాబు, తర్లువాడ సర్పంచ్ బి.ఆర్.బి.నాయుడు, మజ్జి వెంకట్రావు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా రాజునేని ట్రస్ట్ అధినేత శ్రీనివాసులు నాయుడు జన్మదిన వేడుకలు



**గూడూరు, (రాజధాని వార్తలు):** గూడూరు నియోజకవర్గ పరిధిలోని చిల్లకూరు మండలం చేడిమాల గ్రామానికి చెందిన రాజనేని రామానాయుడు చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపక అధ్యక్షులు రాజనేని శ్రీనివాసులు నాయుడు జన్మదిన వేడుకలను మంగళవారం ఘనంగా శ్రేయోభిలాషులు, అభిమానులు నిర్వహించి శుభాకాంక్షలు తెలియజేశారు. ముందుగా జన్మదిన కేకును కట్ చేసి అందరికి పంచిపెట్టి సంబరాలు జరుపుకున్నారు. ఈ జన్మదిన వేడుకల్లో భాగంగా గూడూరుకు చెందిన నిరుపేద మహిళ జ్యోతికి జీవనాధారంగా ఉండేందుకు తోపుడు బండిని శ్రీనివాసులు నాయుడు చేతుల మీదుగా అందజేశారు. ఈ సందర్భంగా శ్రీనివాసులు నాయుడు మాట్లాడుతూ పేదవారికి సాయం చేయడంలో ఉన్న సంతృప్తి మరెక్కడ ఉండదని తెలియజేశారు. పేదవారికి విద్య, వైద్యం చేయూత అందించడంలో మా ట్రస్ట్ ఎప్పుడూ ముందుంటుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ కో ఫౌండర్ శిరీషమ్మ, అధ్యక్షులు పిచ్చయ్య నాయుడు, కార్యదర్శి రామయ్య నాయుడు, నెల్లూరు అర్బన్ ఎంఈఓ హమీద్, బాబు, శ్రీదేవి, ప్రజెంద్రారెడ్డి, రఘురామిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# చిన్నపిల్లలను అంగన్వాడీ కేంద్రంలో చేర్పించాలి : ఐసిడిఎస్ సూపర్వైజర్ హైమావతి



**గూడూరు, (రాజధాని వార్తలు):** పిల్లలందరినీ అంగన్వాడీ కేంద్రాల్లో చేర్పించాలని ఐసిడిఎస్ సూపర్వైజర్ హైమావతి తెలిపారు. గూడూరు అర్బన్ ఐసిడిఎస్ ప్రాజెక్ట్ పరిధిలోని నర్సింగరావుపేట సెక్టార్ పోతురాజు గుడి అంగన్వాడీ కేంద్రంలో పోషణ మాసోత్సవ కార్యక్రమాలను సిడిపిఓ మెహబూబి ఏ సి డి పి ఓ శారద ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ మాట్లాడుతూ బిడ్డ పుట్టిన అరగంటలోపు తల్లి ఇచ్చే ముర్రుపాలు వ్యాధి నిరోధక శక్తి పెరగడమే కాక ఆరోగ్యంగా శ్రేయస్కారంగా ఉంటుందన్నారు. బిడ్డకు తల్లి మురిపాలు మొదటి టీకాలా పని చేస్తుందని తెలిపారు. ప్రాథమిక బాల్య సంరక్షణ విద్య గురించి తల్లిదండ్రులకు వివరించారు. కథలు బొమ్మలు ప్రీ స్కూల్ నిర్వహిస్తే శారీరిక అభివృద్ధి మానసిక అభివృద్ధి సాంఘిక అభివృద్ధి కలుగుతుందన్నారు పిల్లలం దరినీ అంగన్వాడీ కేంద్రాల్లో చేర్పించాలని 0 నుండి నుండి 3 ఏళ్ల పిల్లలందరికీ నవచేతన థీమ్తో శారీరిక మానసిక అభివృద్ధి పిల్లల్లో పెరుగుదల ఏ విధంగా కలుగుతుందో అవగాహన కల్పించారు. అంతేకాకుండా బిడ్డకు ఆరు నెలలు వచ్చేవరకు తల్లిపాలు ఇవ్వాలని ఏడవ నెల నుండి బిడ్డకు ఆహార అలవాట్లు నేర్పించాలన్నారు. రెండు సంవత్సరాలు వచ్చే అంతవరకు ఆహారంతో పాటు తల్లిపాలు ఇవ్వడం కొనసాగించాలన్నారు. ఏడవ నెల నుండి రాష్ట్ర ప్రభుత్వం బాలామృతం అనుబంధ పోషకాహారంతో పాటు నెలకు 25 గుడ్లు రెండున్నర లీటర్ల పాలు రెండుసార్లు టేక్ హోమ్ రేషన్ అన్ని అంగన్వాడి కేంద్రాల్లో మూడు సంవత్సరాలు పూర్తి అయ్యేంతవరకు అందజేస్తున్నారని అది బాలింతలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో ఏఎన్ఎం కవిత అంగన్వాడీ టీచర్లు సుధా మాధురి వర్కర్లు పోలమ్మ, ఆశా వర్కర్లు తల్లులు యువత పాల్గొన్నారు.

# ఎన్నికలు నిష్పక్షపాతంగా, పారదర్శకంగా నిర్వహించాలి

## - రెండవ సాధారణ ఎన్నికల సన్నాహక సమావేశంలో జిల్లా ఎన్నికల అధికారి జితేష్ వి. పాటిల్







**కొత్తగూడెం, (రాజధాని వార్తలు):** ఎన్నికలు నిష్పక్షపాతంగా, పారదర్శకంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ మరియు జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ అధికారులను ఆదేశించారు. జిల్లాలో జరగనున్న జెడ్పిటిసి, ఎంపీటిసి మరియు గ్రామ పంచాయతీ రెండవ సాధారణ ఎన్నికలకు సంబంధించి మంగళవారం ఐడిఓసి కార్యాలయం సమావేశ మందిరంలో సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి జిల్లా కలెక్టర్ మరియు జిల్లా ఎన్నికల అధికారి జితేష్ వి.పాటిల్ అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ రోహిత్ రాజు, భద్రాచలం సబ్ కలెక్టర్ మృణాల్ శ్రేష్ఠ, అదనపు కలెక్టర్ డి.వేణుగోపాల్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యా చందన, జడ్పీ సీఈవో నాగలక్ష్మి, జిల్లా పంచాయతీ అధికారి చంద్రమౌళి, జిల్లా ఉపాధి కల్పనాధికారి శ్రీరామ్ తదితరులు పాల్గొన్నారు. నోడల్ అధికారులు, తాసిల్దార్లు, ఎంపీడీవోలు ఎన్నికల నిర్వహణలో పాటించాల్సిన నిబంధనలు, అమలు చేయాల్సిన చర్యల గురించి ప్రత్యేక సూచనలు అందించారు. ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ మరియు జిల్లా ఎన్నికల అధికారి జితేష్ పాటిల్ మాట్లాడుతూ..జిల్లాలో స్థానిక సంస్థల ఎన్నికలు జెడ్పిటిసి, ఎంపీటిసి రెండు విడతలుగా మరియు గ్రామ పంచాయతీ మూడు విడతలుగా నిర్వహించనున్నట్లు వివరించారు. అక్టోబర్ 9న నోటిఫికేషన్ విడుదలై అదేరోజు నామినేషన్ల స్వీకరణ ప్రారంభమై అక్టోబర్ 17న ముగుస్తుందని చెప్పారు. అక్టోబర్ 23, 27 తేదీల్లో జెడ్పిటిసి, ఎంపీటిసి ఎన్నికల పోలింగ్ జరగనుంది. ఫలితాలు నవంబర్ 11న ప్రకటించబడతాయి. గ్రామపంచాయతీ ఎన్నికల పోలింగ్ అక్టోబర్ 31, నవంబర్ 4, 8 తేదీల్లో మూడు విడతలుగా జరుగుతుందని, పోలింగ్ ముగిసిన రోజే సాయంత్రం ఫలితాలు ప్రకటించబడతాయని కలెక్టర్ వెల్లడించారు. జిల్లా మొత్తం 22 మండలాల్లో రెండు విడతలుగా జెడ్పిటిసి మరియు ఎంపీటిసి ఎన్నికలు జరగనున్నాయి అని తెలిపారు. మొత్తం 22 జెడ్పిటిసి స్థానాలు, 233 ఎంపీటిసి స్థానాలు ఉండగా, మొదటి విడతలో భద్రాచలం డివిజన్ పరిధిలోని 11 మండలాల్లో 11 జెడ్పిటిసి, 113 ఎంపీటిసి స్థానాలకు గాను 602 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేయగా, రెండవ విడతలో కొత్తగూడెం డివిజన్ పరిధిలోని 11 మండలాల్లో 11 జెడ్పిటిసి, 120 ఎంపీటిసి స్థానాలకు గాను 669 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేయబడ్డాయి అన్నారు. ప్రతి విడతలో 20 శాతం అదనపు రిజర్వ్ పోలింగ్ కేంద్రాలు కూడా సిద్ధంగా ఉంచుతున్నట్లు తెలిపారు. గ్రామ పంచాయతీ ఎన్నికలు జిల్లా మొత్తం 471 గ్రామ పంచాయతీలు, 4,168 వార్డులు, 4,242 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేయబడ్డాయి. మొదటి విడతలో 8 మండలాల్లో 159 గ్రామ పంచాయతీలు, రెండవ విడతలో 7 మండలాల్లో 156 గ్రామ పంచాయతీలు, మూడవ విడతలో 7 మండలాల్లో 156 గ్రామ పంచాయతీలలో నిర్వహించబడనున్నాయి అని కలెక్టర్ తెలిపారు. సమావేశంలో ఎన్నికల వ్యయాల నమోదు, ఎన్నికల కోడ్ ఉల్లంఘనలపై తక్షణ చర్యలు, ఫ్లయింగ్ స్క్వాడ్ కార్యకలాపాలపై చర్చ జరిగింది. ఎన్నికల సమయంలో అధికారులు, సిబ్బంది ఎటువంటి రాజకీయ కార్యకలాపాల్లో పాల్గొనరాదని, ప్రభుత్వ కార్యాలయాల్లో రాజకీయ ఫొటోలు, క్యాలెండర్లు, వాల్ పోస్టర్లు, కటౌట్లు తొలగించాలని కలెక్టర్ ఆదేశించారు. అలాగే రాజకీయ విగ్రహాలకు ముసుగులు కప్పాలని సూచించారు. ఎన్నికల సమయంలో అక్రమ నగదు, మద్యం పంపిణీని గుర్తించి అరికట్టడానికి ఫ్లయింగ్ స్క్వాడ్ బృందాలు ప్రత్యేక చర్యలు చేపడతాయని తెలిపారు. ప్రజలకు అసౌకర్యం కలగకుండా అన్ని ఏర్పాట్లు చేయడం ప్రధాన లక్ష్యమని ఆయన స్పష్టం చేశారు. రాష్ట్ర ఎన్నికల కమిషన్ విడుదల చేసిన షెడ్యూల్‌తోనే ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమల్లోకి వచ్చిందని జిల్లా కలెక్టర్ తెలిపారు. అధికారులు ఎన్నికల సంఘం మార్గదర్శకాలు, నియమ నిబంధనలు, చట్టాలపై స్పష్టమైన అవగాహన కలిగి ఉండాలని సూచించారు. ప్రభుత్వ కార్యాలయాలు, బస్టాండ్లు, పబ్లిక్ పార్కులు వంటి ప్రదేశాల్లో ఉన్న హోర్డింగులు, బ్యానర్లు, పోస్టర్లు, స్టిక్కర్లు తొలగించాలని ఆదేశించారు. ప్రజలను ప్రభావితం చేసేలా గోడలపై రాసిన నినాదాలను చెరిపివేయాలని అధికారులన కలెక్టర్ ఆదేశించారు. జిల్లా ఎస్పీ రోహిత్ రాజు మాట్లాడుతూ, ఎన్నికలను శాంతియుత వాతావరణంలో నిర్వహించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్నారు. ఎన్నికల సమయంలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసు శాఖ పకడ్బందీగా కట్టుదిట్టమైన భద్రతా చర్యలు చేపడుతుందని తెలిపారు. పోలింగ్ కేంద్రాల వద్ద చట్టం, శాంతి భద్రతలు కాపాడటానికి మూడు అంచల భద్రత ఏర్పాటు కు ప్రత్యేక బలగాలు నియమించబడ్డాయని, అక్రమంగా నగదు, మద్యం పంపిణీ అడ్డుకట్ట వేసేందుకు గాను అంతర్రాష్ట్ర సరిహద్దులు వద్ద చెక్ పోస్టులు ఏర్పాటుచేసి అక్రమ రవాణా వ్యక్తులపై కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. ప్రజలు స్వేచ్ఛగా, ఎటువంటి ఒత్తిడి లేకుండా తమ ఓటు హక్కును వినియోగించుకోవడానికి పోలీసులు పూర్తిస్థాయి సహకారం అందిస్తారని తెలిపారు. అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి ఎన్నికలను సమర్థవంతంగా నిర్వహించాలన్నారు. ఈ సమావేశంలో ఏ ఈ ఆర్ ఓలు, నోడల్ అధికారులు, తాసిల్దార్లు, ఎంపీడీవోలు మరియు ఎం పి ఓలు సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ప్రభుత్వం వైఫల్యాలు ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు స్థానిక సంస్థల ఎన్నికల ద్వారా గొప్ప అవకాశం

## - మాజీ మంత్రి, బి ఆర్ ఎస్ కొత్తగూడెం నియోజకవర్గం ఇంచార్జీ వనమా పిలుపు - నియోజకవర్గ స్థాయి కార్యకర్తల విస్తృత స్థాయి సమావేశంలో బి ఆర్ ఎస్ పార్టీ క్యాడర్‌కు దిశా నిర్దేశం చేసిన వనమా - స్థానిక సంస్థల ఎన్నికల్లో బి ఆర్ ఎస్ పార్టీ అభ్యర్థుల గెలుపు కోసం పార్టీ కార్యకర్తలు, నాయకులు కలిసికట్టుగా పనిచేసి, అన్ని స్థానాల్లో విజయం సాధించేందుకు కృషి చేయాలని మాజీమంత్రి వనమా వెంకటేశ్వరరావు పిలుపు







**కొత్తగూడెం, (రాజధాని వార్తలు):** కొత్తగూడెం నియోజకవర్గం బి ఆర్ ఎస్ కార్యకర్తలు, నాయకులు, అభిమానుల విస్తృత స్థాయి సమావేశం పాత పాల్వంచలోని మాజీమంత్రి వనమా వెంకటేశ్వర రావు నివాసంలో జరిగింది. ఈ సమావేశానికి బి ఆర్ ఎస్ కార్యకర్తలు, నాయకులు, అభిమానులు పెద్ద సంఖ్యలో తరలి వచ్చారు. ఈ సమావేశంలో మాజీ మంత్రి బి ఆర్ ఎస్ పార్టీ కొత్తగూడెం నియోజకవర్గ ఇన్చార్జి వనమా వెంకటేశ్వరరావు మాట్లాడుతూ... కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రధాన ప్రచారాస్త్రాలుగా ఎంచుకొని, ప్రజలకు గత పది ఏళ్లలో బి ఆర్ ఎస్ ప్రభుత్వంలో పార్టీ అధినేత కేసీఆర్ సారధ్యంలో జరిగిన మేలు, అందిన సంక్షేమ ఫలాలను, ప్రయోజనాలను వివరించి, బి ఆర్ ఎస్ అభ్యర్థుల విజయానికి ప్రతి ఒక్కరు అహర్నిశలు పాటుపడాలని వనమా వెంకటేశ్వరరావు పిలుపునిచ్చారు.కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను, ఇచ్చిన గ్యారెంటీలను అమలు చేయకుండా ప్రజలను, అన్ని వర్గాల వారిని ఇబ్బందుల గురి చేస్తున్న తీరును గ్రామ గ్రామాన ఇంటింటికి వెళ్లి వివరించాలని మాజీ మంత్రి వెంకటేశ్వరరావు కోరారు. కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్‌లో తులం బంగారం ఇస్తానన్న కాంగ్రెస్ ప్రభుత్వం హామీని నిలబెట్టుకోలేదని, నిరుద్యోగులకు నెలకు 3000 రూపాయల భృతి ఇస్తానని ప్రకటించి, అసలు ఆ విషయాన్ని వదిలేసారని వనమా వెంకటేశ్వరరావు చెప్పారు. ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రసవం జరిగితే గత కెసిఆర్ ప్రభుత్వం ఇచ్చిన కేసీఆర్ కిట్టును, ఈ ప్రభుత్వంలో ఇవ్వకుండా ఇబ్బందులకు గురి చేస్తుందని, ఈ విషయాన్ని కూడా ప్రజలకు తెలియజే యాలని వనమా సూచించారు. రైతులకు రైతు బంధు ఇవ్వడంలేదని ,రుణమాఫీ కూడా అందక రైతులు పడుతున్న ఇబ్బందులను, ప్రతి రైతు కుటుంబాన్ని కలుసుకొని కార్యకర్తలు, నాయకులు తెలియజేయాలని వనమా కోరారు. యూరియా తగినంతగా సరఫరా చేయకపోవడంతో రైతులు పడుతున్న ఇబ్బందులను కూడా ప్రధానంగా గ్రామాల్లో కీలక అంశంగా తీసుకొని కార్యకర్తలు నాయకులు రైతులను చైతన్యవంతులు చేసి బిఆర్ఎస్ అభ్యర్థుల విజయానికి పాటుపడాలని కోరారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో బి ఆర్ ఎస్ నాయకులు, కార్యకర్తలు అలుపెరగని పోరాటంతో కాంగ్రెస్ ప్రభుత్వ యొక్క విధానాలను ఎండగడుతూ... ప్రజల్లో గత పది ఏళ్ల బి ఆర్ ఎస్ పాలనలో సీఎం కేసీఆర్, కేటీఆర్ చేసిన అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను, ప్రస్తుత పాలకులతో పోల్చి చూపిస్తూ ఎన్నికల్లో ఘన విజయం సాధించడమే లక్ష్యంగా పనిచేయాలని స్పష్టం చేశారు. బి ఆర్ ఎస్ పార్టీ ఎంపిక చేసిన అభ్యర్థులను కార్యకర్తలు నాయకులు సైనికుల్లా కష్టపడి గెలిపించి.. కాంగ్రెస్ ప్రభుత్వానికి తగిన గుణపాఠం చెప్పి, రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో తిరిగి బీఆర్ ఎస్ ప్రభుత్వమే అధికారంలోకి రావడం ఖాయమని, ఎవరు ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, అధికార పార్టీ బెదిరింపులకు...లొంగవద్దనీ, అలాంటి అవసరం లేదని, బి ఆర్ ఎస్ పార్టీ క్యాడర్‌కు ఎల్లప్పుడూ మీ వనమా అండగా ఉంటాడని, ఏ కష్టం వచ్చినా నిలబడతాననీ మాజీ మంత్రి వనమా వెంకటేశ్వరరావు భరోసా ఇచ్చారు.

# భగవాన్ దాస్ కాలనీ అమ్మవారి సన్నిధిలో మహా అన్నదాన కార్యక్రమం

## - సద్దుల బతుకమ్మకు భారీ ఎత్తున హాజరైన మహిళలు





**భద్రాచలం, (రాజధాని వార్తలు):** భద్రాచలంలో భగవాన్ దాస్ కాలనీలో సద్దుల బతుకమ్మ వేడుకలు అంగరంగ వైభవంగా జరిగాయి. అమ్మవారి ఆలయం వద్ద అమ్మవారు సరస్వతి అలంకరణలో దర్శనమిచ్చారు. అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. 1200 మందికి పైగా భక్తులు అన్నదానంలో పాల్గొని అన్న ప్రసాదం స్వీకరించారు. తీరొక్క పూలతో అందంగా పేర్చిన బతుకమ్మలను మహిళలు కూడళ్లకు తీసుకువచ్చి గుంపులుగా చేరి పాటలతో, ఆటలతో హోరెత్తించారు. ఆడపిల్లల నుంచి పెద్దవారిదాకా అందరూ ఉత్సాహంగా పాల్గొని పండుగను జాతర వాతావరణంలో కొనసాగించారు. ప్రతి ఇంటి మహిళలు తమ ఇళ్లలో తయారు చేసిన బతుకమ్మలను రంగుల పూలతో అలంకరించి తీసుకువచ్చారు. పూల సువాసన, పాటల రాగాలు, చప్పట్ల శబ్దాలతో ప్రాంతమంతా ఉత్సవ వాతావరణాన్ని సంతరించుకుంది. మహిళలు ఒకే తీరులో వలయంగా కూర్చుని ఆటలాడటం, పాటలు పాడటం చూసి చిన్నారులు కూడా ఉత్సాహంతో పాల్గొన్నారు. సద్దుల బతుకమ్మ వేడుకల్లో స్థానికులు భారీ ఎత్తున పాల్గొని ఒకరితో ఒకరు శుభాకాంక్షలు పంచుకున్నారు. అంతా పూల వర్ణాలతో మెరిసిపోతూ సద్దుల బతుకమ్మ జాతర ఘనంగా ముగిసింది.

ఈ కార్యక్రమంలో కుంజా ధర్మా, భూక్యా రంగా, ముగడ హరినాథ్, ఎస్కే సిరాజ్, ఆడబాల వెంకటేశ్వర్లు, ప్రియ, సున్నం భూలక్ష్మి, తెల్లం సునీత, కే రామకృష్ణ, శ్రీదేవి, పి రాం బాబు, జ్యోతి, అరుణ, కే శ్రీను, నిర్మల, రామకృష్ణ, వీరమణి, నాగేశ్వరరావు, సుదర్శన్, రామాచారి, స్వరూప, సుశీల, లీలావతి, సాయి, ప్రియాంక, రమణమ్మ, క్రిష్ణ ప్రియ,ఉష, వాణి, రమణ, కమల, యశోద, మీనా, గణేష్, బి రాజేశ్వరి, సమ్మక్క సారక్క దేవుడమ్మ, మహేష్, సంతోష్,హరికృష్ణ, గోపాల కృష్ణ, లత, రమ్య, జయ, మని, భక్తులు మరియు కాలనీ ప్రజలు పాల్గొన్నారు.


# వేళంగిలో మహా శోభాయాత్రగా దుర్గమ్మ కలశాల ఊరేగింపు

## - భవాని భక్తులతో గ్రామమంతా భక్తిమయం





**కరప, (రాజధాని వార్తలు):** కాకినాడ రూరల్ కరప మండలం వేళంగి గ్రామంలో దుర్గమ్మ కలశాల ఊరేగింపు అత్యంత వైభవంగా నిర్వహించారు. శరన్నవరాత్రులు సందర్భంగా మంగళవారం దుర్గాష్టమి కావడంతో గ్రామమంతా పండుగ శోభతో మార్మోగిపోయింది. కనకదుర్గ ఆలయ ప్రాంగణంలో జరిగిన పూజల అనంతరం కలశాలతో ఊరేగింపుగా గ్రామంలోని ప్రధాన వీధులలో తిరిగారు. ట్రాక్టర్లపై పార్వతీ పరమేశ్వరులు, వినాయకుడు, దుర్గామాత పాత్రధారణలతో భక్తులు ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. వీరిని చూసేందుకు గ్రామస్తులు, భక్తులు వీధుల వెంట నిండుగా తరలి వచ్చారు. ఊరేగింపులో భవానీలు, ముత్తైదువులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. శిరసుపై కలశాలను మోస్తూ అమ్మవారిని స్తుతిస్తూ భజనలతో చిన్నారులు అమ్మవారి కీర్తనలు పాడుతూ ముందుండగా డప్పులు, మేళతాళాలు, శంఖాల శబ్దాలతో ఊరేగింపు మరింత ఉత్సాహభరితంగా సాగింది. ప్రతి ఇంటి వద్ద గ్రామవాసులు దీపారాధనలు చేస్తూ కలశాన్ని స్వాగతించారు. చివరిగా ఊరేగింపు ఆలయానికి చేరుకొని అమ్మవారికి ప్రత్యేక నైవేద్యం సమర్పించడంతో పాటు భక్తులకు



తీర్థప్రసాదం పంపిణీ చేశారు. ఆలయ అభివృద్ధి కమిటీ భక్తులకు ఎటువంటి సౌకర్యం కలగకుండా అన్ని ఏర్పాట్లు చేశారు. శరన్నవరాత్రులు ఉత్సవాలలో దుర్గాష్టమి రోజున భక్తుల సహకారంతో గత మూడు సంవత్సరాల నుండి కలశాల పూజ చేయటం జరుగుతుందని తెలిపారు.

# సంపాదకీయం


## కొత్త రాజకీయ పొద్దుపొడుపు ఎప్పుడు

భారత దేశ రాజకీయాలు సంధి దశలో ఉన్నాయి. అయితే గత కొంతకాలంగా సంభవిస్తున్న పరిణామాలు భావి రాజకీయాల తీరుతెన్నులు మారబోతున్నాయన్న సంకేతాల నిస్తున్నాయి. ముఖ్యంగా బీజేపీ, కాంగ్రెస్ శిబిరాల్లో కదలికలు అనేక ఊహాగానాలకు దారి తీస్తున్నాయి. ఓట్ చోరీ ఆరోపణల తర్వాత ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ తప్ప కాంగ్రెస్‌లో మరో నేత కనపడడం లేదు. బీజేపీపై రాహుల్ తదుపరి ఆరోపణలు ఏమి చేయనున్నారన్న ఉత్కంఠ సర్వత్రా నెలకొని ఉంది. ఓట్ చోరీపై ఇప్పటి వరకూ రెండు సార్లు విలేఖరుల సమావేశం నిర్వహించి, ఆయన వెల్లడించిన అంశాలకు చాలా ప్రచారం లభించింది. రాహుల్ తదుపరి వదిలే హైడ్రోజన్ బాంబు గురించి కూడా ఆసక్తి వ్యక్తమవుతోంది. నిజానికి కాంగ్రెస్ అధ్యక్షుడుగా ఉన్న సమయంలో కంటే పార్టీ అధ్యక్ష పదవిని వదులుకున్న తర్వాతే రాహుల్ గాంధీ చాలా జాగ్రత్తగా తన వ్యక్తిగత ప్రతిష్ఠ పెంచుకుంటూ వస్తున్నారు. భారత్ జోడో యాత్ర, భారత్ జోడో న్యాయయాత్ర రెండింటి లోనూ మేధావులు, ప్రజల దృష్టిని రాహుల్ విశేషంగా ఆకర్షించారు. డీలాపడ్డ కాంగ్రెస్ శ్రేణులకు కొత్త ఉత్సాహాన్ని సమకూర్చారు. రాహుల్ గాంధీ ఏమి చేస్తారన్న దానిపైనే తమ భవిష్యత్ ఆధారపడి ఉందని కాంగ్రెస్ నేతలు భావిస్తున్నారు. భారత్ జోడో యాత్రల తర్వాత సామాజిక న్యాయంపై రాహుల్ దృష్టి సారించారు. శాస్త్రీయమైన కులగణన జరిపి వివిధ సామాజిక వర్గాలకు న్యాయం చేయాలన్న డిమాండ్‌ను లేవనెత్తారు. మరోవైపు భారత రాజ్యాంగం ప్రమాదంలో పడుతోందన్న భావనను కల్పించేందుకు తీవ్రంగా ప్రయత్నించారు. మోదీ తీసుకుంటున్న అప్రజాస్వామిక నిర్ణయాలను, చేస్తున్న వ్యవస్థల హననాన్ని ఆయన ప్రశ్నిస్తున్నారు. బిహార్‌లో 'ఓటర్ అధికార్ యాత్ర' సందర్భంగా రాహుల్ చేసిన విమర్శలు బాగా చర్చనీయాంశమయ్యాయి. నిన్నమొన్నటి దాకా కాంగ్రెస్‌కు వారసత్వమే గుదిబండగా కనిపించేది. అయితే ఇప్పుడు ఆ వారసత్వంపై నేతల ఆశలు చిగురిస్తున్నాయి. గత ఏడాది అహ్మదాబాద్ లోనూ, ఈ ఏడాది పాట్నాలోనూ నిర్వహించిన కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ సమావేశాల ద్వారా పార్టీకి పూర్వవైభవం తేవాలన్న ఆకాంక్షను పార్టీ కార్యకర్తల్లో రాహుల్ ప్రగాఢంగా రేకెత్తించారు. ఒకప్పుడు గుజరాత్, బిహార్‌లో జరిగిన ప్రజా ఉద్యమాలు కేంద్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ సర్కార్‌ను దెబ్బతీసేందుకు కారణమయ్యాయి. 'మోదీ స్వంత రాష్ట్రంలో బీజేపీని ఓడించడం అవసరం' అని గత నెలలో గుజరాత్‌లో రాహుల్ ప్రకటించారు. గుజరాత్, బిహార్, ఒడిషాతో పాటు దేశమంతటా 'సంఘటన్ సృజన్ అభియాన్' పేరిట కాంగ్రెస్‌ను పటిష్ఠం చేసి, వ్యవస్థీకృత మార్పులు తెచ్చేందుకు రాహుల్ కీలక చర్యలు చేపట్టారు. అనేక రాష్ట్రాల్లో జిల్లా అధ్యక్షుల శిక్షణా శిబిరాలను నిర్వహిస్తున్నారు. జిల్లా స్థాయి నేతలతో రాహుల్ విడివిడిగా సంభాషిస్తున్నారు. డీసీసీ అధ్యక్షుల అభిప్రాయాలకు అభ్యర్థుల ఎంపికలో పరిగణనలోకి తీసుకుంటామని చెప్పి వారిలో ఉత్సాహం నింపుతున్నారు. డీసీసీ అధ్యక్షుల ఎంపికలో కూడా తొలిసారి ఏఐసీసీ పరిశీలకులను నియమించడం ఒక కీలక పరిణామం. పాట్నాలో ఒకప్పుడు బాబూ రాజేంద్ర ప్రసాద్ అధ్యక్షుడుగా ఉన్న, మహాత్మాగాంధీ ఎన్నో చరిత్రాత్మక పోరాటాలు ప్రారంభించిన 'సదాకత్ ఆశ్రమ్' నిన్న మొన్నటి వరకు పాడుపడిపోయి ఉండేది. ఇప్పుడు దానికి పూర్వ కళ వచ్చేసింది. ఇటీవల ఏఐసీసీ విస్తృత వర్కింగ్ కమిటీ సమావేశం ఇదే భవనంలో జరపడం కాంగ్రెస్ కార్యకర్తల్లో ఉత్సాహాన్ని కల్పించింది. ఎన్నికల షెడ్యూలు ప్రకటించకముందే రాహుల్, ఆర్జేడీ నేత తేజస్వి యాదవ్ ఇద్దరూ కలిసి అత్యంత వెనుకబడిన వర్గాలకు న్యాయం కల్పించే మేనిఫెస్టోను (అతి పిఛ్‌డా న్యాయ సంకల్ప్) విడుదల చేశారు. ఇటీవల పార్లమెంట్‌లో చోటు చేసుకుంటున్న పరిణామాలను చూస్తుంటే ప్రతిపక్షాల కార్యాచరణను ప్రధానంగా రాహుల్ గాంధీయే నిర్దేశిస్తున్నారని స్పష్టమవుతోంది. ఆయన లేవనెత్తిన సామాజిక న్యాయ ఎజెండాను ఇతర ప్రతిపక్షాలు కూడా స్వీకరించినట్లు కనపడుతున్నది. ఉపరాష్ట్రపతి ఎన్నిక విషయంలో అభ్యర్థిని కాంగ్రెస్ పార్టీయే నిర్ణయించి, మిగతా ప్రతిపక్షాలను తనకు మద్దతుగా సమీకరించగలిగింది. రాహుల్ నిర్వహిస్తున్న సమావేశాలకు ప్రతిపక్ష నేతలు అందరూ హాజరవుతున్నారు. ఈ దేశంలో ప్రత్యామ్నాయ నేత రాహుల్ తప్ప మరొకరు లేరన్న విషయమై ప్రతిపక్షాలు పెద్దగా విభేదించడం లేదు. ఆర్జేడీ, డీఎంకే, తృణమూల్ కాంగ్రెస్, సమాజ్‌వాది పార్టీతో పాటు ఆమ్ ఆద్మీ పార్టీ కూడా ఇప్పుడు కాంగ్రెస్ వైపు చూస్తున్నాయనడంలో అతిశయోక్తి లేదు. మోదీ ప్రభుత్వంపై రాహుల్ చేస్తున్న పరుష విమర్శలకు సోషల్ మీడియాలో కూడా అధిక ప్రాధాన్యం లభిస్తోంది. గతంలో బీజేపీ సోషల్ మీడియాలో కాంగ్రెస్‌కు వ్యతిరేకంగా చాలా ప్రభావశీలమైన ప్రచారం చేసేది. ఇప్పుడు ఆ టెక్నిక్‌ను కాంగ్రెస్, ఇతర ప్రతిపక్షాలు కూడా నేర్చుకున్నాయి. రాహుల్‌ను అభిమానించే మీడియా విశ్లేషకుల బృందం ఆయన మాట్లాడిన మాటలకు సోషల్ మీడియాలో ప్రాచుర్యం తీసుకువచ్చేందుకు ప్రయత్నిస్తోంది. రాహుల్ మాట్లాడిన వెంటనే ప్రశాంత్ భూషణ్, యోగేంద్ర యాదవ్ నుంచి ప్రకాశ్‌రాజ్ వరకు అందుకుని ఆయనను సమర్థించడం ఒక పరిణామం. స్పష్టంగా చెప్పాలంటే దేశం ఇప్పుడు రాజకీయంగా, సైద్ధాంతికంగా బీజేపీ, కాంగ్రెస్ శిబిరాల మధ్య విడిపోతోంది. మోదీని వ్యతిరేకించే వారు, ద్వేషించేవారు కాంగ్రెస్ శిబిరంలో అనివార్యంగా చేరిపోతున్నారు. పార్టీలు కూడా అదే విధంగా విడిపోతున్నాయి. 2019లో 52 సీట్లు సాధించిన కాంగ్రెస్, 2024లో 99 సీట్లకు చేరుకుంది. 21.2 శాతం ఓట్లు సాధించి కాంగ్రెస్ దేశవ్యాప్తంగా ఏదో ఒక రూపంలో ఉన్నది. హిందీ బెల్ట్‌లోనూ, ఈశాన్యంలోనూ, మధ్య భారతంలోనూ, దక్షిణ భారతావనిలోను కాంగ్రెస్ ముద్రలు ఏదో ఒక రకంగా ఉన్నాయి. 2029లో కాంగ్రెస్ సారథ్యంలో సంకీర్ణ ప్రభుత్వం నెలకొనడం ఖాయమన్న ఆత్మ విశ్వాసం ఆ పార్టీ నేతల్లో కనపడుతోంది.

# నిష్ఠతో, సంకల్పంతో చేస్తే అద్భుతమైన దీక్ష అవుతుంది : పరిపూర్ణానంద స్వామి

### - శ్రీ పీఠంలో 9వ రోజు 'మహాశక్తి యాగం' అష్టమి తిథి - భారీగా హాజరైన భక్తులు - కిక్కిరిసిన ఆవరణ







**కాకినాడ రూరల్, (రాజధాని వార్తలు):** అష్టమి తిథి రోజున అమ్మవారికి నియమంతో, నిష్ఠతో, సంకల్పంతో వ్రతంతో చేయగలిగితే అద్భుతమైన దీక్షగా పరిగణింపబడుతుందని పరిపూర్ణానంద స్వామి పేర్కొన్నారు. "శ్రీపీఠం"లో 9వ రోజు 'మహాశక్తి యాగం' కార్యక్రమం మంగళవారం వైభవంగా జరిగింది. అష్టమి తిథి కావడంతో జిల్లా నలుమూలల నుంచి భారీ సంఖ్యలో మహిళలు హాజరు కావడంతో శ్రీపీఠం ఆవరణ అంతా భక్తులతో కిక్కిరిసిపోయింది. అందుకు తగినట్లుగా నిర్వాహకులు దారి మార్గంలో సైతం కుంకుమార్చన పూజా కార్యక్రమాలు చేసుకునేందుకు వీలుగా ఏర్పాట్లు జరిపారు. 9వ రోజు శ్రీపీఠంలో వేంచేసియున్న ఐశ్వర్యంబికా అమ్మవారిని శ్రీ బగళాముఖి దేవిగా అలంకరించారు. అలాగే దేవీ కవచం, బగళాముఖి హోమంలను వేద పండితుల మంత్రోచ్చరణల నడుమ అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ సంధర్భంగా భక్తులను ఉద్దేశించి పరిపూర్ణానంద స్వామి మాట్లాడుతూ మంగళాష్టమి జయ అష్టమి అని కూడా అంటారు. మంగళవారం అష్టమి వస్తే ఆ రోజు ఒక ప్రభలమైన రోజుగా అమ్మవారిని ఆరాధించే చాలా ప్రసిద్ధమైన రోజుగా కూడా చెబుతారు. ఈసారి అష్టమి మంగళవారం కలసి రావడం అదృష్టం అన్నారు. భారతదేశంలో ఎక్కడ ఇంత స్వురద్రూపమైన బగళాముఖి యొక్క దర్శనం ఇప్పటి దాకా తాను చూడలేదు అన్నారు. రెండు మూడు క్షేత్రాలకు వెళ్ళాను. ఆ రెండు మూడు క్షేత్రాల్లో కూడా ఇలాంటి ఒక శక్తిని కళ్ళతో చూడడానికి అంత వైభవంగా మనం కాకినాడ శ్రీపీఠంలో ఇలా చూడడం మన అందరి అదృష్టం అన్నారు. అష్టమి ఎంత శక్తివంతమైనది అంటే కృష్ణుడు అప్పుడే పుట్టాడు ఆయన పుట్టినప్పటి నుంచి పోయేవరకు అన్నీ కష్టాలే అనుభవించాడు అన్నారు. అష్టమి తిథి యొక్క ప్రభావంతోనే ఆ కష్టాలను భరించగలిగే మహాశక్తి శ్రీకృష్ణుడి దగ్గర అమ్మ అనుగ్రహంతో లభించిందని తెలిపారు. లేకపోతే శ్రీకృష్ణుడు జీవితం చూస్తే పరమాత్ముడిది అన్ని కష్టాలే అన్నారు. ఎందుకు వచ్చాడు, ఏం సాధించాడు అనుకుంటే ఈ లోకంలో ధర్మాన్ని స్థాపించడం కోసం వచ్చాడని తెలిపారు. అన్నీ కష్టాలే పడ్డాడు. ఏ సుఖం లేదు. అలాంటి శ్రీకృష్ణుని అనుగ్రహించిన అమ్మ ఈ అష్టమి రోజున మహా వైభవం, మహా శక్తితో ఉంటుంది అన్నారు.

**అన్నీ తట్టుకుని నిలబడుతుంది స్త్రీ**

ఏదైనా ఒక కష్టం వస్తే తట్టుకోలేక మగవాళ్లు కింద మీద పడిపోతారు. పరువు ఏమైపోవాలి, డబ్బు ఏమైపోవాలి, అంతస్తు ఏమైపోవాలి. నేను ఏమై పోవాలి అని ఆలోచిస్తారు. కానీ అదే ఇంట్లో ఉన్న స్త్రీ ఏం కంగారు పడకండి, బాగా ఉండండి, ఏమీ లేనప్పుడు ఎలా బతకాలో నాకు తెలుసు, ఉన్నప్పుడు ఎలా బతికి చూపించాలో నాకు తెలుసు, ఉన్నప్పుడు బతకగా, లేనప్పుడు కూడా బతికి తీరుతామని స్థిరంతో నిలకడగా రెండు సందర్భాల్లో ఒకేలాగా అన్ని కష్టాలని ఓర్చుకొని తీర్చుకుని నిలబడగలిగి కుటుంబాన్ని కూడా నిలబెట్టగలిగే ఆ శక్తి స్త్రీలలోనే ఉంటుందని స్వామి వారు తెలిపారు. పుట్టుకతోనే స్త్రీలో అమ్మవారి అనుగ్రహం పొందగలిగే శక్తి వచ్చే స్తుంది. అమ్మ అనుగ్రహం చాలా గొప్పది అలాంటి అనుగ్రహానికి ఎప్పుడూ నేను తపిస్తూ ఉంటాన న్నారు. నవమి రోజు అమ్మవారిని బగళాముఖిగా అర్చించుకున్నాం. అమ్మ అనుగ్రహంతో అఖండ సామ్రాజ్య యోగాన్ని ఇవ్వగలిగే మహాలక్ష్మి యొక్క స్వరూపం కలుగుతుంది అన్నారు. రేపు, ఎల్లుండి అమ్మవారిని నిజరూప దర్శనంగా సౌభాగ్య భువనే శ్వరిగా చూస్తాం. ఎల్లుండి అమ్మవారి అలంకరణతో మన దసరా కార్యక్రమం పూపూర్తవుతుందన్నారు. ఆ కార్యక్రమం పూర్తయిన తర్వాత ఏకాదశి రోజు మనందరం ఎదురు చూసే శ్రీమన్నారాయణుడి యొక్క రూపాన్ని దర్శించొచ్చు అన్నారు.

**ఒకరి కీడు ఎప్పుడూ కోరుకోరాదు**


అమ్మని ఆరాధించే ప్రక్రియలో మనం ఒకరి కీడు ఎప్పుడూ కోరుకోకూడదు. మనక ఎవరైనా కీడు తలపెడితే ఇది వాళ్ళ కర్మ అనుకుని వదిలేయాలని స్వామి అన్నారు. అందుకే బగళాముఖి అమ్మ వారి హోమం నిర్వహించుకున్నామన్నారు. హైదరాబాదుకు చెందిన ప్రముఖ నాట్యాచారిణి జ్యోతి మాట్లాడుతూ పరిపూర్ణానంద స్వామీజీకి జన్మ జన్మల రుణపడి ఉంటాను. నా జన్మ నిజంగానే సార్థకమైంది. ఇంతమందిలో నాట్యం చేయడం తెలుసు. ఇంతమంది ముందు యక్టింగ్ చేయడం తెలుసు. కానీ ఇంతమంది పరమ భక్తుల ముందు మైక్ పుచ్చుకొని మాట్లాడడం తెలియదు. ఎంత అదృష్టం అంటే ఈ వేదిక మీద మీ అందరి ముందు ఇలా కూర్చుని గురువుగారి సమక్షంలో లలితా సహస్రం చేస్తాను. మంగళవారం పూట అష్టమి రోజు ఎంతో అద్భుతమైన అమ్మవారికి ప్రీతికరమైన రోజున నేను ఇక్కడ కూర్చుని గురువు సమక్షంలో నేను లలితా సహస్రం చేసుకోవడం అంటే నేను ఎప్పుడు ఊహించలేదు అన్నారు. 9వ రోజు కార్యక్రమంలో భాగంగా అన్న ప్రసాదం అందరికీ ఎటువంటి లోటుపాట్లు లేకుండా నిర్వాహకులు అందజేశారు.

# బాణాసంచా పేలి భార్యా భర్తలు మృతి

### - తీవ్రంగా గాయపడిన కుమారుడు - ఘటనపై మంత్రులు అచ్చం నాయుడు, సుభాష్‌లు దిగ్భ్రాంతి - కుమారుడికి మెరుగైన వైద్యం అందించాలని ఆదేశించిన మంత్రులు









**అమలాపురం, (రాజధాని వార్తలు):** ఇంట్లో ఉంచిన దీపావళి మందు గుండు సామాను పేలిన ఘటనలో ఇరువురు భార్యాభర్తలు మృతి చెందారు. కుమారుడు తీవ్ర గాయాలతో బయట పడ్డాడు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా అయినవిల్లి మండలం విలస గ్రామంలో మంగళవారం సాయంత్రం బాణాసంచా పేలి కంచర్ల శ్రీనివాసరావు (55) భార్య సీత (50) అక్కడికక్కడే మృతి చెందారు. శ్రీనివాసరావు కిరాణా దుకాణం నిర్వహిస్తూ దీపావళి సందర్భంగా గత ఏడాది మందుగుండు సామాను విక్రయించేందుకు ఆర్డీవో వద్ద తాత్కాలిక లైసెన్స్ తీసుకున్నారు. మిగిలిపోయిన దీపావళి మందుగుండు సామాగ్రిని ఇంట్లో భద్రపరిచారు. దీపావళి సమీపించడంతో భార్యా భర్తలిద్దరూ వంటగది పైనుండి దీపావళి మందు గుండు సామాగ్రిని దించుతుండగా ఒక్కసారిగా పేలుడు సంభవించింది. ఈ ప్రమాదంలో భార్యా భర్తలిద్దరూ మృతి చెందగా ఇల్లు కుప్పకూలిపోయింది. 24 ఏళ్ల కుమారుడు తీవ్ర గాయాలతో బయటపడ్డాడు. గాయపడ్డ కుమారుడిని అమలాపురం ఆసుపత్రికి తరలించారు. జిల్లా ఎస్పీ రాహుల్ మీనా, డి.ఎస్.పి సుంకర మురళీమోహన్, సీఐ భీమరాజు, ఎస్సై హరికోట శాస్త్రి సంఘటన స్థలానికి చేరుకుని పరిస్థితిని సమీక్షించారు. మృతదేహాలను వెలికి తీసి పోస్టుమార్టం నిమిత్తం అమలాపురం ఏరియా ఆసుపత్రికి తరలించారు. పేలుడు శబ్దానికి చుట్టుపక్కల ఇల్లు స్వల్పంగా దెబ్బతినగా ప్రజలు భయభ్రాంతులకు గురయ్యారు. ప్రమాదంలో భార్యా భర్తలిద్దరూ మృతి చెందడంతో విలస గ్రామంలో తీవ్ర విషాదం చోటు చేసుకుంది. ఘోర ప్రమాదంపై రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరపు అచ్చం నాయుడు, రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్‌లు తీవ్ర దిగ్భ్రాంతిని విచారం వ్యక్తం చేశారు.

గాయపడిన వారి కుమారునికి మెరుగైన వైద్య సేవలు అందించాలని వైద్యాధికారులను ఆదేశించారు. కొత్తపేట డిఎస్పి సుంకర మురళీమోహన్ తో మంత్రి మాట్లాడి పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. మృతుల కుటుంబాలను ప్రభుత్వ పరంగా ఆదుకుంటామని హామీ ఇచ్చారు. ఇటువంటి సంఘటనలు పునరావృతం కాకుండా రెవిన్యూ, పోలీస్ అధికారులు చర్యలు చేపట్టాలని ఆదేశించారు.

# దేవీ ఆలయాల్లో ఘనంగా దుర్గాష్టమి పూజలు - వేలాదిగా తరలి వచ్చిన భక్తులు





**సామర్లకోట, (రాజధాని వార్తలు):** పెద్దాపురం నియోజకవర్గంలో దుర్గాష్టమి పూజలు అతి ఘనంగా నిర్వహించారు. విజయదశమి మహోత్సవాల్లో భాగంగా దుర్గాష్టమి పూజలకు అత్యంత ప్రాధాన్యత ఉండటంతో నియోజకవర్గంలోని ప్రముఖ దేవి ఆలయాలతో పాటు అన్ని దేవి ఆలయాల్లోనూ మంగళవారం విశేష పూజలు చేపట్టారు. పంచారామ క్షేత్రమైన సామర్లకోట శ్రీ కుమార రామ భీమేశ్వరాలయంలో దుర్గాష్టమి పూజలో భాగంగా బాలా త్రిపుర సుందరి అమ్మవారిని శ్రీ మహిషాసుర మర్దని దేవి అలంకరణలో ఉంచి ప్రత్యేక పూజలు చేపట్టారు. అమ్మవారికి పంచామృతాభిషేకాలతోపాటు లక్ష కుంకుమార్చన, సహస్ర చామంతి అర్చన, దర్బారు సేవ పూజలు నిర్వహించారు. ఆలయ కార్యనిర్వహణ అధికారి బల్ల నీలకంఠం ఆధ్వర్యంలో జరిగిన పూజల్లో 7 వందల మంది భక్తులు పాల్గొని అన్నప్రసాదాలు స్వీకరించారు.

**మరిడమ్మ అమ్మవారి ఆలయంలో :**

పెద్దాపురం శ్రీ మరిడమ్మ అమ్మవారి ఆలయంలో ఆలయ కార్య నిర్వహణ అధికారిణి, దేవాదాయ శాఖ సహాయ కమిషనర్ కే విజయలక్ష్మి ఆధ్వర్యంలో దుర్గాష్టమి సందర్భంగా అమ్మవారిని దుర్గాదేవి అలంకరణలోంచి పంచామృతాభిషేకాలు నిర్వహించారు. అలాగే ఆలయంలో పార్టీవేశ్వరునికి పంచామృత అభిషేకాలు చేపట్టి భక్తులకు ప్రత్యేక ప్రసాదాలు అందజేశారు. పూజల భాగంగా తిరుపతి గ్రామానికి చెందిన శ్రీ కోదండరామ బాల భజన సమాజం నిర్వహించిన భజన కార్యక్రమం భక్తుల నాకట్టుకుంది. అలాగే పెద్దాపురం మండలం కాండ్రకోట గ్రామంలోని నూకాలమ్మ అమ్మవారి ఆలయంలో ఆలయ అధికారుల ఆధ్వర్యంలో అమ్మవారికి పంచామృత అభిషేకాలు, సామూహిక కుంకుమార్చనలు ఘనంగా నిర్వహించారు.

**దుర్గా మల్లేశ్వరి ఆలయంలో :**

సామర్లకోట బడేలమ్మ చెరువు వద్ద గల శ్రీ దుర్గా మల్లేశ్వర ఆలయంలో ఆలయ కార్యనిర్వహణ అధికారిణి, దేవి పుత్రిక కనక విజయలక్ష్మి ఆధ్వర్యంలో ఉదయం నుంచి రాత్రి వరకు ప్రత్యేక పూజలు చేపట్టారు. ఉదయం కనకదుర్గ అమ్మవారికి, నవదుర్గలకు పంచామృతాభిషేకాలు, సామూహిక కుంకుమార్చనలు, భవాని భక్తులచే పూజలను నిర్వహించారు. అలాగే సామర్లకోట స్టేషన్ సెంటర్లోని నూకాలమ్మ ఆలయంలోనూ, అయోధ్య రామపురంలోని అన్ని దేవి ఆలయాల్లోనూ శ్రీదేవి ప్రశాంత నిలయంలో జీవీకే మోహన్‌రావు ఆధ్వర్యంలో మహిళ భక్తులచే సామూహిక కుంకుమార్చనలు భారీగా నిర్వహించారు. ఈ పూజలో నియోజకవర్గ పరిధిలోని ప్రముఖులు, ఆలయ అర్చకులు, సిబ్బంది, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# రెచ్చిపోయిన కానిస్టేబుల్ ఫ్యామిలీ.. భవానీ భక్తుడిపై దారుణం

**నల్లగొండ, (రాజధాని వార్తలు):** పట్టణంలో జరిగిన చిన్న తప్పిదం కారణంగా ఉద్రిక్త వాతావరణం నెలకొంది. ఓ విషయంపై ఆర్టీసీ బస్ డ్రైవర్‌పై విజిలెన్స్ కానిస్టేబుల్ కుటుంబ సభ్యులు దాడి చేశారు. బస్సు డ్రైవర్‌ను చితగ్గొట్టారు. ఈ క్రమంలో బస్‌లోనే ఉన్న ఓ జర్నలిస్ట్.. తన వృత్తిపరంగా వీడియో తీశారు. పైగా అతడు భవాని మాత మాల దీక్షలో ఉన్నారు. వీడియో తీయడాన్నిచూసిన కానిస్టేబుల్ భార్య.. దీక్షలో ఉన్నారని కూడా చూడకుండా జర్నలిస్టుపై అసభ్యకరంగా బూతులతో చెలరేగిపోయింది. పెద్ద పెద్ద పోలీసు అధికారులకు చెప్పినా ఏం చేయలేరంటూ రెచ్చిపోయింది. తాము పోలీస్ డిపార్ట్మెంట్ వాళ్ళమే అంటూ కానిస్టేబుల్ సుపుత్రుడు కూడా రెచ్చిపోయాడు. ఇంతకీ ఏం జరిగిందో ఇప్పుడు తెలుసుకుందాం. హైదరాబాద్ నుంచి నల్లగొండకు వస్తున్న ఆర్టీసీ బస్సు.. క్లాక్ టవర్ సెంటర్‌లో TS05FM0405 కారుకు అనుకోకుండా తగిలింది. ఆ కారు ఓ విజిలెన్స్ కానిస్టేబుల్‌కు చెందింది. దీంతో కానిస్టేబుల్ కుటుంబ సభ్యులు మితిమీరి ప్రవర్తించారు. డ్రైవర్‌ను చితకబాదడంతో పాటు భవానీ మాల వేసుకున్న జర్నలిస్టుపై కూడా దుర్భాషలాడారు.

దీంతో అక్కడ ఘర్షణ చోటు చేసుకుంది. అయితే భవానీ దీక్షలో ఉన్న వ్యక్తి పట్ల అనుచితంగా ప్రవర్తించడంపై భవానీ భక్తులు తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. సదరు కానిస్టేబుల్‌పై టూటౌన్ పోలీస్ స్టేషన్‌లో భవానీ భక్తులు ఫిర్యాదు చేశారు. విజిలెన్స్ కానిస్టేబుల్ కుటుంబ సభ్యులపై చర్యలు తీసుకోవాలని భవానీ స్వాములు డిమాండ్ చేస్తున్నారు.

# ప్రేక్షకులను అనుష్క నిరాశపరచదంతే..!



మిస్ శెట్టి మిస్టర్ పొలిశెట్టి తర్వాత మరో రెండేళ్లు గ్యాప్ తీసుకుని ఘాటి సినిమా చేసింది అనుష్క. క్రిష్ డైరెక్షన్ లో తెరకెక్కిన ఈ సినిమాను యువి క్రియేషన్స్, ఫస్ట్ ఫ్రేమ్ ఎంటర్టైన్మెంట్స్ కలిసి నిర్మించారు. అనుష్క తో పాటు వెంకట్ ప్రభు కూడా సినిమాలో నటించారు. ఫిమేల్ సెంట్రిక్ సినిమాలతోనే సూపర్ హిట్లు కొట్టిన స్టామినా అనుష్కది. ఐతే ఆమె ఈమధ్య వరుస సినిమాలు చేయకపోయినా క్రేజ్ ఏమాత్రం తగ్గలేదు. ఆ నమ్మకంతోనే క్రిష్ ఘాటి సినిమా తీశారు. ఐతే సినిమా థియేట్రికల్ రిలీజ్‌లో డిజాస్టర్ అయ్యింది. సినిమాను ఆడియన్స్‌కి నచ్చేలా చేయడంలో క్రిష్ ఫెయిల్ అయ్యాడు. ఘాటి సినిమా లేటెస్ట్‌గా ఓటీటీ రిలీజైంది. అమెజాన్ ప్రైమ్ వీడియోలో ఘాటి డిజిటల్ రిలీజైంది. ఐతే అనుష్క ఫ్యాన్స్ థియేటర్‌లో ఎలాగు చూడలేకపోయారు ఓటీటీ లో అయినా చూద్దామని ఫిక్స్ అయ్యారు. ఐతే ఘాటి సినిమా ఓటీటీలో చూసిన ఆడియన్స్ అనుష్క సూపర్ అనేస్తున్నారు. అనుష్క తన పోర్షన్ వరకు అదరగొట్టేసింది. ఈ సినిమా ఫెయిల్యూర్ పూర్తి బాధ్యత అంతా దర్శకుడిదే అనిపిస్తుంది. సినిమా చూసిన ఎవరైనా అదే చెబుతారు. ఎందుకంటే సినిమా కోసం అనుష్క చాలా ఎఫర్ట్ పెట్టింది. తన వరకు ది బెస్ట్ ఇచ్చింది. కానీ సినిమా కథ, కథనం ప్రేక్షకుడికి ఎంగేజ్ చేసేలా లేకుండా క్రిష్ ట్రాక్ తప్పాడు. ఈ సినిమా రిలీజ్ టైంలో అనుష్క ప్రమోషన్స్ కి రాకపోవడం కూడా ఫెయిల్యూర్ కి రీజన్ అన్నారు. ఘాటి సినిమా రిలీజ్ ముందు చిత్ర యూనిట్ ఎంత హంగామా చేసినా సినిమాను ఎవరు పట్టించుకోలేదు.

అనుష్కతో ఒక వీడియో ప్రమోషన్ చేయించకపోవ దంతో ఆడియన్స్‌కి అది రీచ్ కాలేదు. ఐతే ఘాటి సినిమా ఓటీటీలో చూసిన ఆడియన్స్ మాత్రం అనుష్క వరకు బాగానే చేసింది కానీ డైరెక్టర్ మిగతా యాస్పెక్ట్స్ అన్ని ఫెయిల్ అయ్యా యని అంటున్నారు. అనుష్క ఈమధ్య సినిమాల విషయంలో ఆచి తూచి అడుగులేస్తుంది. ఘాటి కోసం రానాతో చేసిన ఒక స్పెషల్ ఫోన్ టాక్‌లో భాగంగా నెక్స్ట్ ఇయర్ నుంచి వరుస సినిమాలు చేస్తానని అన్నది. ప్రస్తుతం మలయాళంలో ఒక సినిమా చేస్తున్న అనుష్క నెక్స్ట్ తెలుగు సినిమా ఏదవు తుందా అన్న ఆసక్తి ఆమె ఫ్యాన్స్‌లో ఉంది. స్టార్ హీరోలతో కూడా అనుష్క నటించే ఛాన్స్ ఉంది. లేడీ ఓరియెంటెడ్ సినిమాలతో ఒకప్పుడు బాక్సాఫీస్‌ని షేక్ చేసిన అనుష్క ఇప్పుడు పూర్తిగా ఫాం కోల్పోయిందని చెప్పొచ్చు.

# సయ్యారా హీరో కోసం టాప్ డైరెక్టర్స్ క్యూ



భారతీయ సినీపరిశ్రమలో అత్యధిక వసూళ్లు సాధించిన ప్రేమకథా చిత్రంగా చరిత్ర సృష్టించిన తర్వాత సయ్యారా ఇప్పుడు నెట్‌ఫ్లిక్స్ గ్లోబల్ వీక్లీ టాప్ 10 నాన్ ఇంగ్లీష్ చిత్రాల జాబితాలో నంబర్1 స్థానాన్ని కైవసం చేసుకుంది. విడుదలైన కేవలం 3 రోజుల్లోనే ఈ చిత్రం 15 దేశాలలో (ఆస్ట్రేలియా & కెనడా సహా) టాప్ 10 చార్ట్‌లలోకి దూసుకెళ్లింది. వాటిలో తొమ్మిది దేశాలలో నం.1 స్థానాన్ని కైవసం చేసుకుంది. సయ్యారా ఈ ప్రపంచాన్ని ఒక ప్రేమ గీతంగా మారుస్తోంది. హిందీతో పాటు ఈ చిత్రం అరబిక్, బ్రెజిలియన్ పోర్చుగీస్, ఫ్రెంచ్, జర్మన్, ఇండోనేషియన్, మలయ్, స్పానిష్, థాయ్, జులు భాషలలో కూడా అందుబాటులో ఉంది. మోహిత్ సూరి దర్శకత్వంలో యష్ రాజ్ ఫిల్మ్స్ నిర్మించిన ఈ చిత్రంతోనే అహాన్ పాండే, అనీత్ పద్దా నాయకానాయికలుగా పరిచయమయ్యారు. ఇది మ్యూజికల్ లవ్ స్టోరితో వీక్షకుల హృదయాలను గెలుచుకుంది. ముఖ్యంగా అహాన్– అనీత్ జంట కెమిస్ట్రీ మంత్ర ముగ్ధులను చేసింది. ఇప్పుడు అహాన్ పాండే ప్రతిభను మెచ్చి సంజయ్ లీలా భాన్సాలీ, అలీ అబ్బాస్ జాఫర్ లాంటి పెద్ద దర్శకులు స్క్రిప్టులు రెడీ చేస్తుండడం సర్వత్రా ఆసక్తిని పెంచుతోంది. స్వతహాగానే ఒక కొత్త హీరో మొదటి ప్రయత్నమే 500 కోట్ల క్లబ్ సినిమాని అందించాడంటే అతడి తదపరి చిత్రం ఎలా ఉంటుందో చూడాలన్న కుతూహాలం అందరిలోను ఉంటుంది. ఇప్పుడు దిగ్గజ దర్శకులతో అహాన్ ఎలాంటి ప్రయోగం చేయబోతున్నాడో చూడాలనే ఆసక్తి అందరిలోను ఉంది. ఇక టైగర్ ఫ్రాంఛైజీ చిత్రాలతో విసిగిపోయిన అలీ అబ్బాస్ జాఫర్.. జెన్ జెడ్ హీరో అహాన్ పాండే కోసం ఒక లవ్ కం యాక్షన్ సినిమాని రూపొందించాలని ప్రయత్నించబోతున్నాడు. దీనికోసం అంతగా అంచనాలు ఉండని కొత్త కుర్రాడు అయితే బావుంటుందని భావించారు ఆదిత్యా చోప్రా. అందుకే ఇప్పుడు అహాన్ తో అలీ అబ్బాస్ జాఫర్ సినిమాని నిర్మించేందుకు ఆదిత్య చోప్రా ఎంతో ఎగ్జయిటింగ్‌గా వేచి చూస్తున్నారని తెలిసింది. సయ్యారాలో భావోద్వేగ నాటకీయ సన్నివేశాలతో అహాన్ పాండేను, అతడి ఆరాను చూసి అలీ అబ్బాస్ ఆశ్చర్యపోయాడని తెలుస్తోంది. ఒక యువ నటుడితో సినిమా చేస్తే ప్రేక్షకులకు ఆశ్చర్యం కలుగుతుందని అలీ అబ్బాస్‌కి ఆదిత్య చోప్రా సలహా ఇవ్వగానే అతడు వెంటనే ఓకే చెప్పాడట. కళాత్మక చిత్రాల దర్శకుడు సంజయ్ లీలా భాన్సాలీ, టైగర్ ఫేం అలీ అబ్బాస్ జాఫర్ ఇద్దరిలో ఎవరితో అహాన్ ముందుగా ప్రారంభిస్తాడో చూడాలి.

# శ్రీనిధి కెరీర్లోనే మొదటిసారి అలాంటి సినిమా



మామూలుగా ఏ యాక్టర్‌కి అయినా మొదటి సినిమాతోనే మంచి హిట్ అందుకుని కెరీర్ స్టార్టింగ్ నుంచే మంచి అవకాశాలను అందుకుంటూ కెరీర్లో ముందుకెళ్లాలని అనుకుంటూ ఉంటారు. అయితే ఎవరికైనా అనుకోవడం వరకే వారి చేతుల్లో ఉంటుంది. అది అవడం అవకపోవడం విధి లిఖితం. మొదటి సినిమాతోనే హిట్ అందుకునే అదృష్టం చాలా తక్కువ మందికే ఉంటుంది. కెజిఎఫ్ తో నటిగా మంచి గుర్తింపు అందులో శ్రీనిధి శెట్టి కూడా ఒకరు. కెజిఎఫ్ ఫ్రాంచైజ్ సినిమాలతో ఎవరూ ఊహించని డెబ్యూని అందుకున్నారు శ్రీనిధి. మోడలింగ్‌తో కెరీర్‌ను స్టార్ట్ చేసిన శ్రీనిధి, ఆ తర్వాత 2018లో కెజిఎఫ్ మూవీతో సినీ రంగంలోకి అడుగుపెట్టారు. కెజిఎఫ్, కెజిఎఫ్2 సినిమాల్లో శ్రీనిధి నటనకు ఎంతో మంది ముగ్దులయ్యారు. ఆ తర్వాత నేచురల్ స్టార్ నానితో కలిసి హిట్3 సినిమా చేశారు శ్రీనిధి. హిట్ 3 తర్వాత శ్రీనిధి నుంచి టాలీవుడ్‌లో వస్తోన్న సినిమా తెలుసు కదా. స్టార్ బాయ్ సిద్దు జొన్నలగడ్డ హీరోగా రాశీఖన్నా, శ్రీనిధి శెట్టి హీరోయిన్లుగా తెరకెక్కిన సినిమా తెలుసు కదా. కాస్ట్యూమ్ డిజైనర్ నీరజ కోన దర్శకురాలిగా మారి చేస్తున్న మొదటి సినిమా ఇది. ఇప్పటికే షూటింగ్ పూర్తి చేసుకున్న తెలుసు కదా, అక్టోబర్ 17న ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ సందర్భంగా తెలుసు కదా ప్రమోషన్స్ లో పాల్గొంటున్న శ్రీనిధి, పలు ఇంట్రెస్టింగ్ విషయాలను వెల్లడిస్తున్నారు. ప్రమోషన్స్‌లో భాగంగా ఓ ఇంటర్వ్యూలో శ్రీనిధి మాట్లాడుతూ, మామూలుగా అందరూ రొమాంటిక్ కామెడీ సినిమాలు చేసి ఆ తర్వాత యాక్షన్ వైపు వెళ్తారని, కానీ తాను మాత్రం యాక్షన్ నుంచి రొమాంటిక్ కామెడీల వైపు వచ్చానని, తన కెరీర్లోనే ఫస్ట్ టైమ్ స్టంట్ మాస్టర్, బ్లడ్ లేని సినిమా చేశానని శ్రీనిధి పేర్కొన్నారు. అమ్మడు చెప్పినట్టు శ్రీనిధి గతంలో చేసిన కెజిఎఫ్, కెజిఎఫ్2 మరియు హిట్3 సినిమాల్లో నెక్స్ట్ లెవెల్ వయొలెన్స్, రక్తపాతం ఉంటాయి. కానీ తెలుసు కదా సినిమా దానికి భిన్నంగా ఉంటుంది. మరి తెలుసు కదా ఎలాంటి ఫలితాన్ని మిగులుస్తుందో చూడాలి.

# తులసి కుమారి ముద్దులకు కత్తెర పడిందట..!



బాలీవుడ్ ప్రేక్షకులు ప్రస్తుతం ఆసక్తిగా ఎదురు చూస్తున్న సినిమాల్లో 'సన్నీ సంస్కారికి తులసీ కుమారి' సినిమా ఒకటి అనే విషయం తెల్సిందే. ఈ సినిమాలో యంగ్ హీరో వరుణ్ ధావన్ నటించాడు. హీరోయిన్‌గా జాన్వీ కపూర్ నటించింది. వీరిద్దరి కాంబోలో రొమాంటిక్ కామెడీ ఎంటర్‌టైనర్‌గా రూపొందిన ఈ సినిమాను దసరా కానుకగా ప్రేక్షకుల ముందుకు తీసుకు రాబోతున్నారు. మరికొన్ని గంటల్లో విడుదల కాబోతున్న ఈ సినిమాకు సెన్సార్ బోర్డ్ నుంచి క్లియరెన్స్ వచ్చింది. ఈ సినిమాకు సెన్సార్ బోర్డ్ యూ/ఎ సర్టిఫికెట్ ఇచ్చిందట, కానీ 13+ వయసు కండీషన్ పెట్టిందని తెలుస్తోంది. అంటే ఈ సినిమాలో ఒక మోస్తరు రొమాన్స్‌ను ప్రేక్షకులు చూడబోతున్నారు. అయితే బాలీవుడ్ మీడియాలో ఈ సినిమా యొక్క సెన్సార్ కట్స్ గురించి ప్రముఖంగా చర్చ జరుగుతూ సినిమాపై అంచనాలు పెంచేస్తున్నారు. బాలీవుడ్‌కి చెందిన సోషల్ మీడియా పేజీల్లో సన్నీ సంస్కారి తులసీ కుమారి సినిమాకు సెన్సార్ బోర్డ్ మొత్తం చూసిన తర్వాత ఎ సర్టిఫికెట్ ఆఫర్ చేయడం జరిగిందట. అయితే ఫ్యామిలీ ఆడియన్స్‌ను దృష్టిలో పెట్టుకుని సినిమాకు యూ/ఎ సర్టిఫికెట్ కావాలని మేకర్స్ విజ్ఞప్తి చేసినట్లు తెలుస్తోంది. దాంతో సెన్సార్ బోర్డ్ పలు కట్స్ చెప్పి, పలు డైలాగ్స్‌కి కత్తెర వేసి, కొన్ని సీన్స్‌ను ట్రిమ్ చేయడం ద్వారా యూ/ఎ ఇచ్చిందని తెలుస్తోంది. ముఖ్యంగా ముద్దు సీన్స్ ఏకంగా 60% కట్ చేశారని తెలుస్తోంది. లెంగ్తీ ముద్దు సీన్స్‌తో పాటు, కాస్త రొమాంటిక్ యాంగిల్ కెమెరా ఫోజ్‌లు సైతం ఉన్నాట. వాటిని కాస్త జూమ్ ఇన్ చేయడం ద్వారా, కొన్ని షాట్స్‌ను ట్రిమ్ చేయడం ద్వారా సెన్సార్ బోర్డ్ కండీషన్‌తో యూ/ఎ కి ఓకే చెప్పిందని అంటున్నారు. అవన్నీ ముద్దులు ఉండి ఉంటే యూత్ ఆడియన్స్‌కి తులసీ కుమారి విశ్వరూపం చూపించేదనే అభిప్రాయం వ్యక్తం అవుతోంది. జాన్వీ కపూర్ ఈ సినిమాలో తులసి కుమారి పాత్రలో కనిపించబోతున్నట్లు సమాచారం అందుతోంది. ఈమధ్య కాలంలో జాన్వీ కపూర్ అందం రెట్టింపు, అంతకు మించి అయిందా అన్నట్లుగా అందంగా ఉందని అభిమానులు మాట్లాడుకుంటున్నారు. గత చిత్రం పరమ్ సుందరిలో జాన్వీ కపూర్ ఎంత అందంగా కనిపించిందో అందరికీ తెలిసిందే. ఇప్పుడు ఈ సినిమాలో అంతకు మించి అన్నట్లుగా అందంగా కనిపించబోతుంది అంటూ ఇండస్ట్రీ వర్గాల వారు ముఖ్యంగా పోస్టర్స్ చూసిన వారు, టీజర్, ట్రైలర్‌ను నచ్చిన వారు అంటున్నారు. జాన్వీ కపూర్ ఈ సినిమాలో ఒక పాటలో అల్ట్రా మోడ్రన్‌గా కనిపించడంతో పాటు, చాలా అందంగా కనిపించింది. అయితే ఆ పాటలో ఆమె డాన్స్‌కి కాస్త విమర్శలు ఎదురైన విషయం తెల్సిందే. ఈ సినిమాలో సన్యా మల్హోత్ర సైతం నటించింది. ఆమెను మించి జాన్వీ కపూర్‌కి ఈ సినిమాలో ప్రాధాన్యత ఉంటుందని తెలుస్తోంది. పరమ్ సుందరి సినిమాపై చాలా ఆశలు పెట్టుకుని ప్రేక్షకుల ముందుకు వచ్చిన జాన్వీ కపూర్‌కి చాలా తీవ్ర నిరాశే మిగిలింది. ఆ సినిమాతో పోల్చితే ఈ సినిమాలో అందాల ఆరబోత విషయంలో మరింత అడ్వాన్స్‌గా జాన్వీ కపూర్ ఉంటుందని అంటున్నారు. కనుక ఈ సినిమా హిట్ అయితే జాన్వీ బాలీవుడ్‌లో తన హిట్ ఖాతా తెరిచినట్లు అవుతుంది. రేపు విడుదల కాబోతున్న ఈ సినిమా ఫలితం కోసం బాలీవుడ్ ప్రేక్షకులు మాత్రమే కాకుండా తెలుగు ప్రేక్షకులు ఎదురు చూస్తున్నారు. ఎందుకంటే తెలుగులో ప్రస్తుతం జాన్వీ కపూర్ పెద్ది సినిమాలో రామ్ చరణ్‌కి జోడీగా నటిస్తోంది. బుచ్చిబాబు దర్శకత్వంలో రూపొందుతున్న పెద్ది సినిమా కోసం జాన్వీ కపూర్ విభిన్నమైన లుక్‌లో కనిపించబోతుంది. వచ్చే ఏడాదిలో రాబోతున్న పెద్ది సినిమాతో టాలీవుడ్‌లో జాన్వీ మరో విజయాన్ని అందుకుంటుందా అనేది చూడాలి.

# మంత్రి రామ నారాయణరెడ్డితో కలిసి శ్రీరాజరాజేశ్వరి అమ్మవారిని దర్శించుకున్న వేమిరెడ్డి





**నెల్లూరు. (రాజధాని వార్తలు):** శరన్నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకుని నగరంలోని స్థానిక దర్గామిట్ట నందు వేంచేసియున్న శ్రీ రాజరాజేశ్వరి అమ్మవారిని మంగళవారం వేమిరెడ్డి విజయ భాస్కర్ రెడ్డి, రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి, తెలుగుదేశం పార్టీ ముఖ్య నాయకులతో కలిసి దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయం మర్యాదలతో వారికి ఘన స్వాగతం పలికిన దేవస్థానం సహాయ కమిషనర్ ఇతర అధికారులు, అర్చక స్వాములు పూర్ణకుంభ స్వాగతం పలికి దర్శన ఏర్పాట్లు చేశారు. అనంతరం అమ్మవారికి విశేష పూజలు నిర్వహించి వేద ఆశీర్వచనాలు, తీర్థప్రసాద వినియోగాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర నాయకులు కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి ఆనం రంగ మయూర్ రెడ్డి, ఆలయ అధికారులు, ఫెస్టివల్ కమిటీ సభ్యులు, పలువురు టిడిపి పార్టీ ముఖ్య నాయకులు పాల్గొన్నారు.



## ఎస్పీ అజిత వేజెండ్లని కలిసిన ఎంపీ వేమిరెడ్డి

**నెల్లూరు. (రాజధాని వార్తలు):** నెల్లూరు పార్లమెంటు సభ్యుల వేమురెడ్డి ప్రభాకర్ రెడ్డి జిల్లా ఎస్పీ అజిత వేజెండ్లని మర్యాద పూర్వకంగా కలిశారు. నూతనంగా జిల్లాకు ఎస్పీ గా వచ్చిన అజిత వేజెండ్లని మంగళవారం జిల్లా పోలీసు కార్యాలయంలో కలిసిన ఎంపీ. ఈ సందర్భంగా పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం పలు విషయాలపై చర్చించారు. జిల్లాలో శాంతి భద్రతల పరిరక్షణపై మాట్లాడారు.

# జీఎస్టీ 2.0పై ప్రజలకు అవగాహన అవసరం: ఎంపీ వేమిరెడ్డి







**నెల్లూరు. (రాజధాని వార్తలు):** పేద, మధ్య తరగతి ప్రజలకు, వ్యాపారస్తులకు కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన జీఎస్టీ 2.0పై అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందని నెల్లూరు పార్లమెంట్ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి అన్నారు. జీఎస్టీ 2.0పై అవగాహన కల్పించే నిమిత్తం జీఎస్టీ జాయింట్ కమిషనర్ కిరణ్ కుమార్, అసిస్టెంట్ కమిషనర్ సోమసుందర ప్రసాద్ తదితరులు ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి ని మంగళవారం ఆయన నివాసంలో కలిశారు. ఈ సందర్భంగా అక్టోబర్ 8 జీఎస్టీపై నిర్వహించే అవగాహన సదస్సుకు ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డిని ఆహ్వానించారు. జీఎస్టీ 2.0పై రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన కరపత్రాన్ని ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి ఆవిష్కరించారు. జీఎస్టీ సంస్కరణల ద్వారా ప్రజలకు ఎంతో మేలు జరుగుతోందని వివరించారు. నిత్యావసరాల ధరలు తగ్గడంతో పాటు.. ప్రజల కొనుగోలు శక్తి పెరుగుతుందని వివరించారు. ప్రతి ఒక్కరూ రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించే అవగాహన కార్యక్రమాల్లో పాలుపంచుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఆడిటర్స్ అసోసియేషన్ ప్రెసిడెంట్ వెంకటేశ్వరరావు, కృష్ణ మోహన్, ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# జరిగేది చెబుతాం.. జరగబోయేది చెబుతాం సోది చెబుతామమ్మ.. సోది చెబుతాం

### - ప్రశాంతమ్మకు ఎరుక చెప్పిన ఓ చిన్నారి





**కోవూరు, (రాజధాని వార్తలు):** సోదెమ్మ సోదో అంటూ ఒడిలో బుట్ట పెట్టుకుని, చేతిలో మంత్రకర్ర పట్టుకుని కోవూరు ఎమ్మెల్యే ప్రశాం తమ్మకు ఎరుక చెబుతూ ఓ చిన్నారి చేసిన సందడి తిరుమల బ్రహ్మోత్సవాల్లో ఆసక్తికర సంఘటన చూపరులకు అమితానందాన్ని కలిగించింది. తిరుమల బ్రహ్మోత్సవాల సందర్భంగా పలువురు వివిధ వేషధారణలు వేసి శ్రీవారి ముందు తమ కళను ప్రదర్శించారు. ఈ నేపథ్యంలో ఎరుకల వేషం వేసిన ఓ చిన్నారి వద్దకు వెళ్లిన ప్రశాంతమ్మ ఆ పాపతో ఎరుక చెప్పించుకున్నారు. ముద్దులొలికే ఆ పాప పలుకులకు, వేషధారణకు ప్రశాంతమ్మ మంత్రముగ్ధులయ్యారు. పాప మాట్లాడుతుండగా.. ఎమ్మెల్యే ప్రశాంతమ్మ అంతే ఆసక్తితో చిన్నారితో ముచ్చటించారు. చిన్నారులపై తనకున్న అనురాగాన్ని మరోసారి చాటి చెప్పారు.

# కలెక్టర్ హిమాన్షు శుక్లా ని మర్యాదపూర్వకంగా కలిసిన ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి





**నెల్లూరు. (రాజధాని వార్తలు):** నెల్లూరు పార్లమెంటు సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి జిల్లాకు కొత్తగా వచ్చిన కలెక్టర్ హిమాన్షు శుక్లాని మర్యాద పూర్వకంగా కలిశారు. నగరంలోని కలెక్టరేట్‌కు వచ్చిన ఎంపీ.. కలెక్టర్‌కు పుష్పగుచ్ఛం ఇచ్చి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎంపీ వేమిరెడ్డి.. కలెక్టర్‌తో భేటీ అయ్యి జిల్లా అభివృద్ధిపై చర్చించారు.

జిల్లా సమస్యలను, చేపట్టాల్సిన అంశాలు, పెండింగ్ విషయాలపై మాట్లాడారు. కలెక్టర్ ను కలిసిన వారిలో డిప్యూటీ మేయర్ రూప్ కుమార్ యాదవ్, కేతంరెడ్డి వినోద్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# శ్రీవారి సూర్యప్రభ వాహన సేవలో పాల్గొన్న ఎమ్మెల్యే ప్రశాంతమ్మ









**నెల్లూరు. (రాజధాని వార్తలు):** అఖిలాండ కోటి బ్రహ్మాండ నాయకుడైన శ్రీవారి సాలకట్ల బ్రహ్మోత్సవాలు తిరుమలలో వైభవంగా కొనసాగుతున్నాయి. టిటిడి ఛైర్మెన్ బిఆర్ నాయుడు, ఇతర సభ్యులతో కలిసి కోవూరు ఎమ్మెల్యే మరియు టిటిడి ట్రస్ట్ బోర్డు సభ్యులైన వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి శ్రీవారి సాలకట్ల ఉత్సవాల్లో భాగంగా మంగళవారం ఉదయం సూర్యప్రభ వాహన సేవలో పాల్గొన్నారు. కలియుగ ప్రత్యక్ష దైవమైన ఏడుకొండలవాడు సూర్యప్రభ వాహనంపై కొలువు తీరి భక్తులకు అభయ ప్రదానం చేశారు. వాహన సేవను తిలకించేందుకు భారీగా భక్తులు మాడ వీధుల్లోకి తరలి వచ్చారు. సూర్యుడు సకలరోగ నివారకుడు, ఆరోగ్య కారకుడు, ప్రకృతి చైతన్య ప్రదాతని అర్చకులు ఈ సందర్భంగా సూర్యప్రభ విశిష్టతను భక్తులకు వివరించారు.

# శివయ్య సేవలో వేమిరెడ్డి విజయభాస్కర్ రెడ్డి

### - మంత్రి రామనారాయణ రెడ్డితో కలిసి ప్రత్యేక పూజలు
### - వేణుగోపాలస్వామి ఆలయ పునర్నిర్మాణాలపై సూచనలు









**నెల్లూరు. (రాజధాని వార్తలు):** రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డితో కలిసి వేమిరెడ్డి విజయభాస్కర్ రెడ్డి మంగళవారం స్థానిక మూలాపేటలో వెలసియున్న శ్రీ భువనేశ్వరి సమేత మూలస్థానేశ్వర స్వామి వారిని దర్శించుకున్నారు. సందర్భంగా దేవస్థానం అధికారులు అర్చక స్వాములు ఆలయ మర్యాదలతో వారికి ఘన స్వాగతం పలికారు. అనంతరం స్వామివారికి అమ్మవారికి విశేష పూజలు నిర్వహించి తీర్థ ప్రసాద వినియోగాలు అందజేశారు. స్వామి వారి కృపాకటాక్షాలు ప్రతి ఒక్కరిపై ఉండాలని వారు ఆకాంక్షించారు అనంతరం శ్రీ రుక్మిణి, సత్యభామ సమేత వేణుగోపాల స్వామి వారిని దర్శించుకుని దేవస్థానం పునర్నిర్మాణ ఏర్పాట్లను పరిశీలించి అధికారులకు తగు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో దేవాదాయ శాఖ సహాయ కమిషనర్ జనార్దన్ రెడ్డి, టిడిపి నేత పుట్ట అజయ్ రెడ్డి, కపిర శ్రీనివాసులు టిడిపి ముఖ్య నేతలు ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

# శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా అమ్మవార్లను దర్శించుకున్న మంత్రి నారాయణ సతీమణి పొంగూరు రమాదేవి










**నెల్లూరు, (రాజధాని వార్తలు):** నెల్లూరు నగరంలోని స్టోన్ హౌస్ పేటలో వెలసి ఉన్న కన్యకాపరామేశ్వరి, బలిజ మహాలక్ష్మీ, కనక మహాలక్ష్మి ఆలయాలను మంత్రి నారాయణ సతీమణి పొంగూరు రమాదేవి దర్శించుకున్నారు. అమ్మవార్లను దర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా కన్యకాపరామేశ్వరి ఆలయ అధికారులు, కమిటీ సభ్యులు ఆమెకు ఘన స్వాగతం పలికారు. శరన్నవరాత్రి ఉత్సవాలు కన్నుల పండుగగా సాగుతున్నాయని రమాదేవి తెలిపారు. నిమ్మకాయల అలంకారంలో ఉన్న అమ్మవారిని దర్శించుకోవటం అదృష్టంగా భావిస్తున్నట్లు ఆమె వెల్లడించారు. ఈ సందర్భంగా రమాదేవి ఆధ్వర్యంలో 310 పేజీలతో అమ్మవారి సావనీర్‌ని కమిటీ ఆవిష్కరించింది. అమ్మవారి పాదుకలను తయారు చేయించి భక్తులకు పంపిణీ చేస్తున్న పాలకమండలికి రమాదేవి అభినందనలు తెలిపారు. అమ్మవారి ఆశీస్సులు రాష్ట్ర ప్రజలందరిపై ఉండాలని ఆకాంక్షిస్తున్నట్లు పొంగురు రమాదేవి తెలిపారు..దుర్గామాత మీ జీవితంలోకి ఆనందం, శాంతి, మరియు విజయాన్ని తీసుకు రావాలని కోరుకున్నారు.

# ఆ ఎమ్మెల్సీ పని బురద చల్లడమే

**- నెల్లూరు సంతపేట మార్కెట్లోని అగ్ని ప్రమాద బాధితులకు బియ్యం బస్తాలు, లక్ష రూపాయల నగదు అందజేసిన నారాయణ సైన్యం - ఎమ్మెల్సీ పర్వత రెడ్డి చంద్రశేఖర్ రెడ్డి పై తీవ్ర విమర్శలు చేసిన నెల్లూరు నగర టిడిపి మహిళ అధ్యక్షురాలు కప్పిర రేవతి - మంత్రి నారాయణ సార్ చేసే అభివృద్ధిని చూసి ఓర్వలేక విమర్శలు - ఇచ్చిన మాటకు కట్టుబడే వ్యక్తి మంత్రి నారాయణ**






**నెల్లూరు, (రాజధాని వార్తలు):** నెల్లూరు నగర అభివృద్ధి ప్రదాత రాష్ట్ర పురపాలక పట్టణాభివృద్ధి శాఖ మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ గారు చేస్తున్న అభివృద్ధిని చూసి ఓర్వలేక వైసిపి వారు విమర్శించడమే పనిగా పెట్టుకోవడం సిగ్గుచేటని తెలుగు దేశం పార్టీ నగర మహిళ అధ్యక్షురాలు కప్పిర రేవతి మండిపడ్డారు. నెల్లూరు నగరంలోని సంతపేట పాత దుస్తుల మార్కెట్ వద్ద అగ్ని ప్రమాద బాధితులకు ఏపీ స్టేట్ వేర్ హౌసింగ్ కార్పొరేషన్ డైరెక్టర్ కపిర శ్రీనివాసులుతో పాటు నారాయణ సైన్యం ఆధ్వర్యంలో బియ్యం బస్తాలు, కొంత నగదును టిడిపి శ్రేణితో కలిసి ఆమె అందజేశారు. ఈ సందర్భంగా టిడిపి నెల్లూరు నగర మహిళ అధ్యక్షురాలు కప్పిర రేవతి మీడియాతో మాట్లాడుతూ దురదృష్టవశాత్తు పాత దుస్తుల షాపుల సముదాయంలో అగ్నిప్రమాదం సంబంధించి పలువురికి నష్టం వాటిల్లడం బాధాకరమన్నారు. ఈ విషయం తెలుసుకున్న మంత్రి నారాయణ ఫోన్లో వివరాలు అడిగి వెంటనే టిడిపి శ్రేణులను పంపి బాధితులతో మాట్లాడారు. అలాగే బాధితులకు సహాయంగా మంత్రి నారాయణ తరుపున కొంత నగదు అందజేసేందుకు ప్రకటించారు. మంత్రి నారాయణ ప్రస్తుతం విదేశ పర్యటనలో ఉన్నారని, నెల్లూరుకు రాగానే బాధితులను మంత్రి నారాయణ పరామర్శించి చెప్పిన ప్రకారం ఆదుకునేందుకు సిద్ధంగా ఉన్నారని చెప్పారు. అయితే ఇటీవల ఈ షాపులను పరిశీలించిన ఎమ్మెల్సీ పర్వత రెడ్డి చంద్రశేఖర్ రెడ్డి ఇష్టానుసారంగా మంత్రి నారాయణపై విమర్శించడం సరి కాదంటూ మండిపడ్డారు. బాధితులను పరామర్శించేందుకు వచ్చిన ఎమ్మెల్సీ ఆ విషయం మరిచిపోయి మంత్రి నారాయణను విమర్శించడమే పనిగా పెట్టుకుని తిరుగుతున్నారంటూ ఎద్దేవా చేశారు. ఇప్పటికైనా వైసీపీ నేతలు పద్ధతి మార్చుకోవాలంటూ ఆమె హితవు పలికారు. ఈ కార్యక్రమంలో టిడిపి ముఖ్య నేతలు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# మాదక ద్రవ్యాలు, వాటి దుర్వినియోగం - అవగాహన కార్యక్రమం




**విజయనగరం, (రాజధాని వార్తలు):** స్థానిక సీతం కళాశాలలో జరుగుతున్న పది రోజుల సంయుక్త వార్షిక శిక్షణ శిబిరంలో భాగంగా “మాదకద్రవ్యాలు మరియు వాటి దుర్వినియోగం” అనే అంశంపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విశాఖపట్నం నార్కోటిక్స్ కంట్రోల్ బ్యూరో ఇన్‌స్పెక్టర్ సతీష్ కుమార్, సబ్-ఇన్‌స్పెక్టర్ అభిజీత్ నాయర్ హాజరై మాట్లాడారు. ఇన్‌స్పెక్టర్ సతీష్ కుమార్ మాట్లాడుతూ ప్రస్తుత డ్రగ్స్ దృశ్యాన్ని వివరిస్తూ, యువత ఎందుకు మాదక ద్రవ్యాల బారిన పడుతున్నారో, దాని వెనుక ఉన్న కారణాలను విశదీకరించారు. డ్రగ్స్‌కు బానిసైన వారిలో కనిపించే లక్షణాలు, వాటి వాడకం వల్ల శారీరక-మానసిక ఆరోగ్యంపై పడే దుష్ప్రభావాలను వివరించారు. అలాగే, డ్రగ్స్ దుర్వినియోగం వల్ల వ్యక్తిగత జీవితం మాత్రమే కాకుండా కుటుంబాలు, సమాజం మొత్తానికీ ఆర్థిక, సామాజిక నష్టాలు కలుగుతాయని తెలియజేశారు. డిప్యూటీ క్యాంప్ కమాండెంట్ లెఫ్టినెంట్ కల్నల్ గుంట ముక్కల భద్రయ్య మాట్లాడుతూ మాదకద్రవ్యాల దుర్వినియోగాన్ని నివారించడానికి ప్రతి ఒక్కరూ కట్టుబడి ఉండాలని, యువతపై తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, స్నేహితులు నిరంతరం దృష్టి పెట్టాలని సూచించారు.

ఈ కార్యక్రమంలో కళాశాల డైరెక్టర్ డాక్టర్ మజ్జి శశిభూషణ్, సుబేదార్ ఆలేటి చంద్ర రావు, ఎన్సిసి అధికారులు కెప్టెన్ సత్యవేణి, లెఫ్టినెంట్ ప్రశాంత్, లెఫ్టినెంట్ కృష్ణ కిషోర్ కృష్ణ, సిఎస్ఓ సత్యనారాయణతో పాటు యూనిట్ అధికారులు మరియు ఎన్సిసి కాడేట్లు చురుకుగా పాల్గొన్నారు.

# వైసిపి నేతల దాడిలో గాయపడ్డ బాధితులను పరామర్శించిన టిడిపి నాయకులు

**- అధికారం పోయిన వైసిపి నాయకుల అరాచకాలు ఆగడం లేదు - ఆధిపత్యం కోసం అమాయకులపై దౌర్జన్యానికి పాల్పడుతున్న వైసీపీ నాయకుల దుశ్చర్యలను ఖండిస్తున్నాం - పార్టీలకు అతీతంగా ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి ప్రజలను ఆదుకుంటున్నారు - బుచ్చిరెడ్డిపాలెం మండల టిడిపి నాయకులు**




**బుచ్చిరెడ్డిపాలెం, (రాజధాని వార్తలు):** మినగల్లు గ్రామంలో వైసిపి నాయ కుడు ఓచర్ల రామ్ గోపాల్ అతని అనుచరుల దౌర్జన్యాలు ఇక సాగవన్నారు బుచ్చిరెడ్డిపాలెం మండలం తెలుగుదేశం పార్టీ అధ్య క్షులు బెజవాడ జగదీష్ ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి ఆదేశాలతో బుచ్చిరెడ్డిపాలెం మండలం మినగల్లు గ్రామంలో వైసీపీ గుండాల దాడిలో గాయపడ్డ పట్టా శ్రీకాంత్, మస్తాన్, సుధీర్ మరియు త్రిలోక్ సాయి కుటుంబాలను టిడిపి మండల నాయకులు పరామర్శించారు. ఆధిపత్యం కోసం మినగలు గ్రామంలో వైసిపి నేతల చేస్తున్న అరాచకాలను ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి దృష్టికి తీసుకెళ్లి బాధితులకు అండగా ఉంటామన్నారు. ఈ సంద ర్భంగా టిడిపి మండల పార్టీ అధ్యక్షులు బెజవాడ జగదీష్ మాట్లా డుతూ గత ఐదేళ్లలో అక్రమాలు అరాచకాలు తప్ప అభివృద్ధి లేదన్నారు. 16 నెలల టిడిపి పాలనలో ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్ర శాంతి రెడ్డి కోవూరు నియోజకవర్గంలోని గ్రామాలలో రోడ్లు, డ్రైన్లు ఇలాంటి మౌలిక సదుపాయాలతో సమకూరుస్తున్నారన్నారు. టిడి పి పాలనలో పార్టీలకు అతీతంగా అనారోగ్య పీడితులకు సీఎం ఆర్ఎఫ్ చెక్కులు అందజేస్తున్న విషయాన్ని బెజవాడ జగదీష్ గుర్తు చేశారు. సామాన్యులకు అందుబాటులో ఉంటూ ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తూ కోవూరు నియోజకవర్గంలో ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి సరికొత్త సాంప్రదాయానికి శ్రీకారం చుట్టా రన్నారు. ఆధిపత్యం కోసం గ్రామాలలో వైసీపీ నేతలు సాగిస్తున్న అరాచకాలు మానుకోవాలని ఆయన ఆయన హితవు పలికారు. వాట్సాప్ స్టేటస్‌లలో వైసిపికి సంబంధించిన ఫోటోలు పెట్టుకోలేదని విద్యార్థులను సైతం వేధిస్తున్న వైసిపి నాయకుల తమ చర్యలు మానుకోవాలని కోరారు. అమాయకులపై దౌర్జన్యాలకు పాల్పడుతున్న వైసిపి నాయకులపై పోలీసులు కఠిన చర్యలు తీసుకోవాలని బెజవాడ జగదీష్ డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు కోడూరు కమలాకర్ రెడ్డి, కెవి శేషయ్య, టిడిపి మాజీ మండల అధ్యక్షులు బత్తల హరికృష్ణ మరియు ఎస్సీ సెల్ అధ్యక్షులు పీతల వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా రాజునేని ట్రస్ట్ అధినేత శ్రీనివాసులు నాయుడు జన్మదిన వేడుకలు

**గూడూరు, (రాజధాని వార్తలు):** గూడూరు నియోజకవర్గ పరిధిలోని చిల్లకూరు మండలం చేడిమాల గ్రామానికి చెందిన రాజనేని రామానాయుడు చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపక అధ్యక్షులు రాజనేని శ్రీనివాసులు నాయుడు జన్మదిన వేడుకలను మంగళవారం ఘనంగా శ్రేయోభిలాషులు, అభిమానులు నిర్వహించి శుభాకాంక్షలు తెలియజేశారు. ముందుగా జన్మదిన కేకును కట్ చేసి అందరికి పంచిపెట్టి సంబరాలు జరుపుకున్నారు. ఈ జన్మదిన వేడుకల్లో భాగంగా గూడూరుకు చెందిన నిరుపేద మహిళ జ్యోతికి జీవనాధారంగా ఉండేందుకు తోపుడు బండిని శ్రీనివాసులు నాయుడు చేతుల మీదుగా అందజేశారు. ఈ సందర్భంగా శ్రీనివాసులు నాయుడు మాట్లాడుతూ పేదవారికి సాయం చేయడంలో ఉన్న సంతృప్తి మరెక్కడ ఉండదని తెలియజేశారు. పేదవారికి విద్య, వైద్యం చేయూత అందించడంలో మా ట్రస్ట్ ఎప్పుడూ ముందుంటుందని తెలియజేశారు.

ఈ కార్యక్రమంలో ట్రస్ట్ కో ఫౌండర్ శిరీషమ్మ, అధ్యక్షులు పిచ్చయ్య నాయుడు, కార్యదర్శి రామయ్య నాయుడు, నెల్లూరు అర్బన్ ఎంఈఓ హమీద్, బాబు, శ్రీదేవి, ప్రజెంద్రారెడ్డి, రఘురామిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# RAJADHANI CLASSIFIEDS Ad. Call 9440662699, rajadhanivartalu.com

## EDUCATIONAL

- కల్లం ఇంజనీరింగ్ కాలేజీ, గుంటూరు, 0863-2119726
- యస్ ఆర్ ఐ అకాడమీ ఆఫ్ సైన్సెస్ అండ్ హాస్పిటల్, మంగళగిరి 08645-230101
- ఎయిమ్స్ హాస్పిటల్, మంగళగిరి 9493065718
- యస్ ఆర్ యమ్ యూనివర్సిటీ, ఏపీ నీరుకొండ, 0863-2429299
- విట్ యూనివర్సిటీ, ఏపీ, ఐనవోలు, 0863-2370444
- IVY Overseas, Vijayawada 73375 55680
- VIVA School, Nambur 0866 668 8999
- అరవింద స్కూల్ వేర్ ఈచ్ చైల్డ్ ఈజ్ స్పెషల్, మంగళగిరి 08645-246878
- Eurekha Child, An AID India Initiative, Chennai 89398 20480
- Adarsha Educational Society Visakhapatnam, 0891-287 4605
- SPRITS Colleges, Kadapa, 9848664650
- Centuriaon University Rollavaka, AP 9840015963

## HOSPITALS

- అష్రఫ్ మెటర్నిటీఇ అండ్ టి మల్టీ స్పెషాలిటీ హాస్పటల్, విజయవాడ డా.యం.ఎ. రెహమాన్, 0866-2475087
- చింతలూరు ఆయుర్వేదం డాక్టర్ డి.విశ్వనాథ్, 9032990138
- హాసిని మల్టీ స్పెషాలిటీ హాస్పటల్ మందడం, డా. రహీమ్ బాషా 87902 27564
- శాస్త్రి బామ్ ఆయుర్, మంగళగిరి, 7999959999
- Manipal Hospitals, Vijayawada, 0866-2469700
- Sri Sivanath Ayurvedic Clinic Vijayawada, 09440 162256
- Rushad Opticals,Mangalagiri 99667 87654

## MATRIMONIAL

- కావ్యశ్రీ మ్యారేజ్ లింక్స్: 1వ, 2వ,లేట్ మ్యారేజెస్, తోడు,సంబధాలు, డైవోర్సీస్, విడోస్, డోయర్స్,పెన్షనర్లకు,అన్ని కులాల వారికీ పోస్ట్ సెటిల్మెంట్లు(స్త్రీలకు ఫ్రీ రిజిస్ట్రేషన్) ఫోన్: 9100669324
- జానీ మ్యారేజ్ లింక్స్, విజయవాడ 985394613
- Post your Alliances ad on Rajadhani Vartalu NewsPaper
- Post your Alliances ad on rajadhanivartalu.com

## REAL ESTATE

- New Sneha Builders & Developers, Kurnool, AP 9440662699
- గాలిసా రియల్ ఎస్టేట్, అమరావతి 9440662699
- Apartments for Sale, Attractive Price,Crystal Constructions, Gated Community, NRI Hospital Road, Srinivasam Apartments, Mangalagiri, 9440662699
- ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల పరస్పర సహాయ సహకార గృహనిర్మాణ సంఘం, 0866-2452129
- ప్రైమ్ లివింగ్ రియల్ ఎస్టేట్ మంగళగిరి, 994860855

## NGO's

- శ్రీ శారదా పీఠం, విశాఖపట్నం 0891-2763332
- జ్ఞానానందం, ఐనవోలు చర్చ్ 8790878542
- ఇమ్మానుయేల్ చర్చ్, ఐనవోలు 9866777439
- Christian Rights Protection Service of India, Vijayawada 79897 88645
- రామయ్య చారిటబుల్ ట్రస్ట్ ప్రెసిడెంట్ టి.రమేష్, మంగళగిరి 0863-999999

## RESTAURENTS

- New Continental Park Hotel Vijayawada, 0866-6679999
- అయ్యూబ్ బిర్యానీ హౌస్, ఇబ్రహీంపట్నం 9502727306
- Hotel Ilapuram, Vijayawada 0866-2575251
- Lemontree Premier, Vijayawada, 0866-6919999
- Bismilla Biryani Point Tadepalli, 6300096288
- Khaleel Bhai Family, Restaurent, Guntur 855087555
- Novotel,Vijayawada 0866-6688999
- నాని స్వీట్స్, మంగళగిరి 8374220220, 9989229799
- Lakshmi Mourya Malkapuram, 9052631122
- Seweet Magic, Mangalagiri 9059323334
- Hello Idly, Mangalagiri 95424 93333
- Chill Out Restaurent Undavalli, 8179549922
- Hotel Park Residency Vijayawada-81216 69996

## COMPANIES

- ఈ-కామర్స్ కన్సల్టింగ్ నవీన్, 9008640610
- Insurence needs for NRI's Call 6305479394
- Hareesh Video Shooting 9666643567
- S RICE Traders Vijayawada 9849741984
- రవికాంత్, ఐటీ కన్సల్టింగ్ 9908188454
- ఎప్ట్రానిక్స్ స్మార్ట్ సొల్యూషన్స్, మంగళగిరి 0866-2466675
- ఐవిస్ ఇ-సర్వీలియన్సు కంపెనీ మంగళగిరి, 040-40038590
- నవీన్ ఈకామర్స్ కన్సల్టింగ్ 9008640610
- యూ యస్ ఎ స్మార్ట్ డీల్స్ గ్లోవ్స్ మాస్క్స్ 001-2489965595
- సిహెచ్.చంద్రశేఖర రెడ్డి, ది నూతక్కి ప్రాథమికవ్యవసాయ సహకార పరపతి సంఘం లిమిటెడ్, 08645-275239
- ఇన్కమ్ టాక్స్ ప్రాక్టీషనర్లు మంగళగిరి, 789998999
- Visakha Healthcare 92466 46561
- Vivanta, Vijayawada 0866 664 4444
- Minerva Grand 0866 667 8888
- Rain Tree Park, Nambur, ijmprop.com
- Echo Friendly Bags, Hyderabad-92461 69069
- ఏపీ యస్ యస్ డి సి హెల్ప్ లైన్ తాడేపల్లి, 8004252422
- Sri Venkateswara panbrokers, Guntur 0863-2228628
- మధు గ్రాఫిక్స్ డిజైనర్, హైదరాబాద్ 6303728907
- AICA Events, 9133133688
- శ్రీ దుర్గా డిజైనర్స్ లేడీస్ టైలర్స్ మంగళగిరి, 9959308664
- Madeena Trading Company Vijayawada, 9000628426
- పొట్లాబత్తుని శ్రీకాంత్ లక్ష్మి సారీస్, మంగళగిరి 08645-234002
- డిజిటల్ ఎక్స్పోనెంట్స్, కిషోర్ digitalexponents.in 7793903754
- చైతన్య జి.జి బ్యాంక్, రాయపూడి గుంటూరు జిల్లా, 08645-244266
- ఏపీ యస్ ఆర్ టి హెల్ప్ లైన్ తాడేపల్లి, 0863-2340678
- జవహర్ ఆటోనగర్ ఆటోమొబైల్ టెక్నికల్ అసోసియేషన్ 9394139239, 8143444459
- Capital Way Residency, Tadepalli, 9493523232
- Lemon Tree Hotel, Vijayawada, 866 691 9999
- For Classifieds ad, Call 9440662699
- Rajadhani Real Estate Plots,Amaravati, AP Buy / Sell 9440662699

RAJADHANIVARTALU.COM 9440662699


# మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణ విరమించకుంటే రాష్ట్ర వ్యాప్త ఆందోళన

## - అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం సమర్పించిన వైఎస్ఆర్సిపి శ్రేణులు






**అమలాపురం, (రాజధాని వార్తలు):** నిర్మాణంలో ఉన్న ప్రభుత్వ మెడికల్ కళాశాలలను ప్రైవేటీకరించాలన్న కూటమి ప్రభుత్వ నిర్ణయాన్ని విరమించుకోవాలని లేకుంటే రాష్ట్రవ్యాప్త ఆందోళన చేపడతామని వైఎస్ఆర్సిపి ఎస్సి సెల్ విభాగం హెచ్చరించింది. వైస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వై.యస్. జగన్ మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు రాష్ట్ర ఎస్సీ సెల్ అధ్యక్షుడు టీ జె సుధాకర్ బాబు, అంబేద్కర్ కోనసీమజిల్లా అధ్యక్షుడు చిర్ల జగ్గిరెడ్డి పిలుపు మేరకు డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా ఎస్సీ సెల్ ఆధ్వర్యంలో అమలాపురం ఈదరపల్లి అంబేద్కర్ విగ్రహం వద్ద మంగళవారం నిరసన చేపట్టారు. ప్రభుత్వ మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణను విరమించాలంటూ నేతలు శాంతియుత నిరసన చేపట్టారు. పేద, సామాన్య వర్గాల ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందుబాటులో ఉండేందుకు వైయస్ జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం 17 మెడికల్ కళాశాలల నిర్మాణానికి శ్రీకారం చుట్టిందన్నారు. వాటిలో కొన్ని మెడికల్ కళాశాలను జగన్ ప్రభుత్వం ప్రారం భించగా నిర్మాణ దశలో ఉన్న ప్రభుత్వ మెడికల్ కళాశాలలను కూటమి ప్రభుత్వం స్వార్థ ప్రయోజనాల కోసమే ప్రైవేటీకరణ చేపడుతుందని దుయ్యబట్టారు. ప్రభుత్వ నిర్ణయంతో బడుగు, బలహీన వర్గాల విద్యార్థులకు వైద్య విద్యను దూరం చేయడమేనని మండిపడ్డారు. ప్రభుత్వం మెడికల్ కళాశాలలను ప్రైవేటీకరించాలన్న ఆలోచనను విరమించుకోవాలని లేకుంటే రాష్ట్రవ్యాప్త ఆందోళన ఉధృతం చేస్తామని, అలాగే ఢిల్లీలోని కేంద్ర ప్రభుత్వానికి రాష్ట్ర ప్రభుత్వ ప్రజా వ్యతిరేక స్వార్థపూరిత విధానాన్ని వివరిస్తామని అన్నారు.

అనంతరం అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రాన్ని సమర్పించారు. ఈ కార్య క్రమంలో ఎమ్మెల్సీ బొమ్మి ఇశ్రాయేలు, మాజీ మంత్రి రాజోలు వైసీపీ కోఆర్డి నేటర్ గొల్లపల్లి సూర్యారావు, జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షులు గొల్లపల్లి డేవిడ్ పి గన్నవరం కో ఆర్డినేటర్ గన్నవరపు శ్రీనివాసరావు, జడ్పీ చైర్మన్ విప్పర్తి వేణు గోపాల్ రావు, మాజీ ఎమ్మెల్యే పాముల రాజేశ్వరి దేవి, జడ్పీటీసీ పందిరి శ్రీహరి, చెల్లిబోయిన శ్రీను, బద్రి బాబ్జి, వైసీపీ రాష్ట్ర సోషల్ మీడియా వింగ్ సెక్రటరీ ఉం డ్రు బాబ్జి, కమిడి ప్రవీణ్, సరెళ్ల రామకృష్ణ, ఉండ్రు వెంకటేష్, చింతా రామకృష్ణ, పినిపే జయరాజ్, గుత్తుల చిరంజీవి, పాలమూరి, ప్రవీణ్, చేట్ల రామారావు, నక్కా సంపత్, కాశి రామకృష్ణ, మట్టా శైలజ, కోటుం స్వర్ణ శేఖర్, కుంచే సుభాష్, ఈతకోట శ్రావణ్, పెయ్యల సాయి, గెడ్డం కిరణ్, కుంచే స్వామి, కోరుకొండ కిరణ్, పరమట శ్రీను, శ్యామ్ తదితరులు పాల్గొన్నారు.

# మాదంతా ఖాకీ బుక్.. పింక్ బుక్ తెలీదన్న డీజీపీ





**హైదరాబాద్, (రాజధాని వార్తలు):** తెలంగాణ రాష్ట్ర నూతన డీజీపీగా శివధర్ రెడ్డి ఈరోజు (బుధవారం) బాధ్యతలు చేపట్టారు. పండితుల వేద మంత్రాల నడుమ డీజీపీగా శివధర్ బాధ్యతలు స్వీకరించారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. డీజీపీగా నియమించినందుకు తెలంగాణ ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలియజేశారు. ఏ లక్ష్యంతో తనను నియమించారో అందుకు అనుగుణంగా పనిచేస్తామని స్పష్టం చేశారు. తన మొదటి ఛాలెంజ్ లోకల్ బాడీ ఎన్నికలని తెలిపారు. శాంతియుతంగా ఎన్నికలు పూర్తి చేయడానికి సన్నద్ధం అవుతున్నామని చెప్పారు. పోలీస్ శాఖలో 17,000 ఖాళీలు ఉన్నాయని.. ఆ నియామకాలు పూర్తి అయ్యేలా చర్యలు తీసుకుంటామన్నారు. బేసిక్ పోలీసింగ్‌తో సాంకేతికతను ఉపయోగించుకుని మరింత సమర్థవంతంగా పని చేస్తామని డీజీపీ తెలిపారు.

**మావోయిస్టులు.. ఆ భయం వద్దు..**

మావోయిస్టు పొలిట్ బ్యూరో మల్లోజుల వేణు గోపాల్ ఇటీవల ఒక ప్రకటన రిలీజ్ చేశారని.. బయటకు రావడానికి, ఆయుధాలు వదిలి పెట్టడానికి నిర్ణయం తీసుకున్నామంటూ ప్రకటన విడుదల చేశారన్నారు. జనరల్ సెక్రటరీ బసవరాజు ఉన్నపుడే ఆ నిర్ణయం జరిగిందని వేణుగోపాల్ ప్రకటనలో పేర్కొన్నారని చెప్పారు. వేణుగోపాల్ ఇచిన స్టేట్‌మెంట్‌ను జగన్ ఖండించారని.. ప్రజా పోరాట పంథా సక్సెస్ అవల్లేదని మావోయిస్టులే అంటున్నారని డీజీపీ వెల్లడించారు. పోలీసులు వేధిస్తారని భయం లేకుండా ఎలాంటి సంశయం లేకుండా మావోయిస్టుల జన జీవన స్రవంతి లోకి రావాలని విజ్ఞప్తి చేశారు. చాలా మంది ఇప్పటికే పార్టీ నుంచి బయటకు వస్తున్నారని.. రీసెంట్ సెంట్రల్ కమిటీ మెంబర్ కవితక్క కూడా లొంగిపోయారన్నారు. మావోయిస్టులతో తమకు ఇక్కడ సమస్య లేనప్పుడు వాళ్ళతో చర్చలు అనవసరమని చెప్పారు.

**పూర్తి సహకారం...**

సైబర్ సెక్యూరిటీ, ఈగల్ టీంలకు పూర్తి సహకారం ఉంటుందని స్పష్టం చేశారు. బేసిక్ పోలీసింగ్ & విజువల్ పోలీసింగ్ మానిటరింగ్ సిస్టమ్ ఇంప్రూవ్ చేస్తామన్నారు. 'మాకు ఉన్నదంతా ఖాకీ బుక్.. మాకు పింక్ బుక్ గురించి తెలియదు. ఇతరుల వ్యక్తిత్వ హనానికి పాల్పడేలా సోషల్ మీడియాలో పోస్టులు పెడితే చర్యలు తీసుకుంటాం' అంటూ నూతన డీజీపీ శివధర్ రెడ్డి హెచ్చరించారు.

# ఇందిరమ్మ క్యాంటీన్లకు వచ్చి వెనుతిరిగిన పేదలు

**హైదరాబాద్, (రాజధాని వార్తలు):** తొలి రోజున నోరూరించే అల్పాహారాలను రుచి చూపించిన ఇందిరమ్మ క్యాంటీన్లు రెండో రోజు ఒక అల్పాహారం మాత్రమే అందించారు. అదీ కేవలం 150 మందికి వడ్డించి మూసేశారు. దీంతో ఉదయం 9 గంటలలోపే వచ్చిన అల్పాహారం అయిపోవడంతో చాలామంది పేదలు తిరిగి వెళ్లిపోవడం కనిపించింది. మోతినగర్, ఖైరతాబాద్ మింట్‌కాంపౌండ్‌లలో ఇదే పరిస్థితి కనిపించింది.

ఈ రెండు కేంద్రాల వద్ద ఉదయం టిఫిన్లు, మధ్యాహ్నం భోజనం చేసిన వారిని పలుకరించగా, కనీసం రెండు అల్పాహారాలు, మధ్యాహ్నం భోజనంలో మరో కర్రీ పెడితే బాగుంటుందని అభిప్రాయపడ్డారు. అధికారులు చొరవ తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.

Printed & Published by Pattan Hussain Khan, on behalf of M/S Vastitude Media Pvt.Ltd; Printed at Jagathi Publications Ltd., Sakshi Press, Survey No. 766/2 Ankireddy Palem Village, Guntur Rural, Dist. Guntur-522005, AP; Published at 6-45/1, Thullur Mandal, Guntur Dt,AP-522237; RNI NO: APTEL/2019/77985, Whatsapp: 9440662699,Email: rajadhanivartalu@gmail.com | Web: rajadhanivartalu.com | Founding Editor: Pattan Hussain Khan